# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లా వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 130 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజీలు : 8, వెల రూ. 5, శుక్రవారం - 23 - ఆగస్టు - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad


## తెలంగాణ గ్రూపు 2 షెడ్యూల్ విడుదల

- ఏడాది డిసెంబర్ 15, 16 తేదీలలో పరీక్షలను నిర్వహించనున్నట్టు వెల్లడించింది.
- తాజాగా గ్రూపు 2 పరీక్షల షెడ్యూల్ ని టీజీపీఎస్సీ విడుదల
- పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు సమయం కావాలని నిరుద్యోగులు ధర్నాలు




తెలంగాణలో గ్రూపు 2 పరీక్ష తేదీలు వాయిదా పడుతూ వస్తున్న విషయం తెలిసిందే. వాస్తవానికి ఆగస్టు నెలలోనే జరగాల్సి ఉండగా.. పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు సమయం కావాలని నిరుద్యోగులు ధర్నాలు

## సీఎం రేవంత్ రెడ్డితో ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ భేటీ



హైదరాబాద్, ఆగస్ట్ 22: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జాక్వెలిన్ హ్యూ గురువారం సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వివిధ రకాల పంటలకు సంబంధించి అధిక దిగుబడిని అందించే కొత్త వంగడాలపై పరిశోధనలు చేపట్టాలని ఈ సందర్భంగా డీజీ డాక్టర్ జాక్వెలిన్ హ్యూకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధికి ఉపయోగపడేలా పరిశోధనలు ఉండాలని సీఎం రేవంత్ ఆకాంక్షించారు. ఇక్రిశాట్‌ను ఓ సారి సందర్శించాలంటూ జాక్వెలిన్ చేసిన విజ్ఞప్తిపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సాధ్యమైనంత త్వరలో ఇక్రిశాట్‌ను సందర్శిస్తానని డీజీ డాక్టర్ జాక్వెలిన్‌కు సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## కోల్‌కతా ఘటనపై ప్రధాని మోదీకి దీదీ లేఖ..

దేశవ్యాప్తంగా కోల్‌కతా జూనియర్ డాక్టర్ హత్యాచార ఘటనపై చర్చ

"దేశంలో వనితలపై జరుగుతున్న హత్యాచార ఘటనలను మీ దృష్టికి తీసుకువస్తున్నా.




కోల్‌కతా: దేశవ్యాప్తంగా కోల్‌కతా జూనియర్ డాక్టర్ హత్యాచార ఘటనపై చర్చ జరుగుతున్న వేళ.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఇందులో ఆమె మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ప్రస్తావించారు. వీటిని ఆపడానికి కఠిన చట్టాలు తీసుకురావాలని ప్రధాని

## సీఎం రేవంత్ నిజ స్వరూపం బయటపడింది



- ఏ ఊర్లో అయినా వంద శాతం రుణమాఫీ అయ్యిందా?
- 22 లక్షల మందికి రుణమాఫీ కాలేదు"
- రైతు భీమా, రైతు బంధు, చెరువులు నింపిన ఘనత కేసీఆర్ ది అని తెలిపారు.

యాదాద్రి, ఆగస్టు 22: సీఎం రేవంత్ రెడ్డి నిజస్వరూపం బయట పడిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు. గురువారం ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ... జనగామకు వచ్చి కొమురవెల్లి మల్లన్న మీద ఓట్టు వేసి ఆగస్టు 15 వరకు రైతులకు రుణమాఫీ చేస్తా అన్నాడు... ఏ ఊర్లో అయినా వంద శాతం రుణమాఫీ అయ్యిందా? ఇంకా 22 లక్షల మందికి రుణమాఫీ కాలేదు" అని చెప్పారు. రుణమాఫీ మొత్తం కాలేదని కాంగ్రెస్ మంత్రులే ఒప్పుకున్నారన్నారు. తెలంగాణ ప్రజలను కాపాడాలని యాదాద్రి నర్సింహాస్వామిని వేడుకున్నానన్నారు. ఆగస్టు నెల వచ్చినా ఊర్లల్లో చెరువులు నింపడం లేదన్నారు. మిగతా..2లో

# అచ్యుతాపురం ఘటనపై ఉన్నతస్థాయి విచారణ కమిటీ : చంద్రబాబు

- విచారణ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.
- వైసీపీ పాలనలో విశాఖలో 119 సంఘటనల్లో 120 మంది మృతి చెందారని ఆరోపించారు.
- రాష్ట్రంలోని పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ కోసం కమిటీ ఏర్పాటు చేస్తామని,
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
- ఫార్మా కంపెనీ యాజమాన్యంలోనూ అంతర్గత సమస్యలున్నట్టు గుర్తించామని తెలిపారు.






అమరావతి : విశాఖపట్నం అచ్యుతాపురం సెజ్ లో జరిగిన ఘోర దుర్ఘటనపై ఉన్నతస్థాయి విచారణ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. కమిటీ నివేదిక ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గురువారం ఘటనలో మరణించిన కుటుంబాలను, గాయపడ్డ బాధితులను చంద్రబాబు పరామర్శించారు. అనంతరం రియాక్టర్ పేలిన ఫార్మా కంపెనీని సందర్శించి అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అచ్యుతాపురంలో మీడియా సమావేశంలో ఘటన వివరాలను, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఘటన జరిగిన ఫార్మా కంపెనీ యాజమాన్యంలోనూ అంతర్గత సమస్యలున్నట్టు గుర్తించామని తెలిపారు. పరిశ్రమలో ఏం జరిగింది. లోపాలపై కమిటీ విచారిస్తుందని వెల్లడించారు.

## పోలాండ్ నుంచి ఇజ్రాయెల్, రష్యాకు ప్రధాని



- ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఘర్షణలపై ఆయన తీవ్ర ఆందోళన
- యుద్ధభూమిలో ఏ సమస్యకూ పరిష్కారం లభించదని భారత్ దృఢంగా విశ్వసిస్తోందని మోడీ చెప్పారు.
- పోలాండ్ రాజధానిలో భారతీయ కమ్యూనిటీ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోడీ మిగతా..2లో

# బీఆర్ఎస్ సన్నాసులను నమ్ముకొని రైతులు ఆగం కావద్దు: సీఎం

- రూ.2 లక్షల రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం 100 శాతం కట్టుబడి ఉందని సీఎం
- మాటలు నమ్ముకొని రైతులు ఆగం కావద్దని సూచించారు.
- సన్నాసులను నమ్ముకొని ఆగం కావద్దు. రైతుల సమస్యలు విననప్పుడు ధర్నాలు చేయాలి. మీ సమస్యలు
- రుణమాఫీ చేయడంతో బీఆర్ఎస్ నేతలకు ఏం చేయాలో పాలుపోవట్లేదు. మిగతా..2లో




## ఎసెన్షియా కంపెనీ దుర్ఘటన అత్యంత బాధాకరం..



- ప్రమాదంలో 17మంది దుర్మరణం చెందడం తీవ్రంగా కలచివేస్తోందన్నారు.
- మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

అమరావతి, ఆగస్టు 22: అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా కంపెనీ దుర్ఘటన అత్యంత బాధాకరమని రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... మిగతా..2లో

## ఏపీలో న్యాయం, ధర్మం కనిపించడం లేదు..


చంద్రబాబు సర్కార్‌పై వైఎస్ జగన్ ధ్వజం



- టీడీపీలో ఎవరిస్థాయిలో వాళ్లే రెడ్‌బుకు పేరిట విధ్వంసాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.
- బాధితులు పోలీసుస్టేషన్‌కు వెళ్తే ఎదురు కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు.
- అరాచకాలపై న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమని, బాధితులకు అండగా నిలబడాలని సూచించారు.

అమరావతి : ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలో చంద్రబాబు సర్కార్ పనితీరుపై మండిపడ్డారు. మిగతా..2లో

## తిరుమలలో ప్రత్యేక దర్శనాలు రద్దు..



- వీఐపీల సిఫార్సు లేఖలపై ప్రత్యేక దర్శన సదుపాయం కల్పిస్తారు.
- అక్టోబర్ 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో జరిగే ఆర్జిత సేవలతో
- శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలలో అధిక రద్దీ ఉంటుంది. మిగతా..2లో

# దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రారంభించిన రెండో రాష్ట్రం ఏపీ.

- పంచాయతీల్లో 87 పనులు పూర్తి చేసేలా 57లక్షల మందికి పని కల్పించేలా గ్రామ సభలు
- దేశంలో ఎన్నడూ లేని విధంగా 13,326
- దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రారంభించిన రెండో రాష్ట్రం ఏపీ అని తెలిపారు.
- 25వేలకు పెంచి ఎన్డీఏ చిత్తశుద్ధిని చూపిందని పవన్ వెల్లడించారు.
- రూ.240 కోట్ల పై చిలుకు నిధులు పంచాయతీల నుంచి వచ్చేవన్నారు.




అమరావతి: దేశంలో ఎన్నడూ లేని విధంగా 13,326 పంచాయతీల్లో 87 పనులు పూర్తి చేసేలా 57లక్షల మందికి పని కల్పించేలా గ్రామ సభలు నిర్వహిస్తున్నామని డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రారంభించిన రెండో రాష్ట్రం ఏపీ అని తెలిపారు. రెండో తరం సంస్కరణలతో మలి దశ విప్లవాన్ని ఏపీ నుంచి మొదలు పెడుతున్నామన్నారు.

## జనవరి నుంచి తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం: మంత్రి ఉత్తమ్



- వచ్చే ఏడాది జనవరి నుంచి సన్న రకం బియ్యం పంపిణీ
- నాణ్యమైన బియ్యం వినియోగదారులకు అందించడం ప్రాధాన్యత అని వివరించారు.

హైదరాబాద్: రాష్ట్రంలో రేషన్‌కార్డు దారులందరికీ వచ్చే ఏడాది జనవరి నుంచి సన్న రకం బియ్యం పంపిణీ చేయనున్నట్టు పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. మిగతా..2లో

## సీఎం రేవంత్ నిజ స్వరూపం బయటపడింది

### మొదటి పేజీ తరువాయి

బెంగాల్ ప్రభుత్వంపై సుప్రీం ఆగ్రహం.. మూడు దశాబ్దాల్లో ఇలాంటి కేసు చూడలేదన్న న్యాయమూర్తి..

రైతు భీమా, రైతు బంధు, చెరువులు నింపిన ఘనత కేసీఆర్ ది అని తెలిపారు. జాబ్ క్యాలెండర్ ఏమైంది..? రెండు లక్షల ఉద్యోగాలు ఏవి..? ప్రశ్నించారు. "పోలీసులను హెచ్చరిస్తున్న.. మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతం కాదు" అని అన్నారు. చీఫ్ సెక్రటరీ మెడలు వంచైనా సరే రుణమాఫీ చేయిస్తామని స్పష్టం చేశారు. మోసం రేవంత్ రెడ్డి ది, పాపం కాంగ్రెస్ పార్టీది అంటూ హరీష్‌రావు వ్యాఖ్యలు చేశారు. రుణమాఫీ విషయంలో సీఎం, మంత్రులవి తలోమాట అన్నారు. ప్రభుత్వంలో సమన్వయం లేక గందరగోళం ఏర్పడిందన్నారు.

**గుడ్ న్యూస్.. గ్రూప్-2 పరీక్ష తేదీ ప్రకటన..?**

రుణమాఫీపై పార్లమెంట్ ఎన్నికల్లో దేవుడి మీద ఒట్టేసి ప్రమాణాలు చేసిన సీఎం మాట తప్పారని మండిపడ్డారు. రైతులందరికీ రుణమాఫీ అందేవరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పోరాటం వల్లే 40% రుణమాఫీ అందుతుందన్నారు. తాము రైతుబంధు పథకంలో 72వేల కోట్లు ఇచ్చామని తెలిపారు. రుణమాఫీ విషయంలో తాము కాంగ్రెస్ నాయకులలాగా హామీలు ఇవ్వలేదన్నారు. ఇంకా 22లక్షల మంది రైతులకు రుణమాఫీ అందేవరకు వానాకాలం రైతు భరోసా పంటలు కోతకు వచ్చినప్పుడు ఇస్తారా అంటూ ప్రభుత్వాన్ని హరీష్‌రావు ప్రశ్నించారు.

## తెలంగాణ గ్రూపు 2 షెడ్యూల్ విడుదల

### మొదటి పేజీ తరువాయి

చేయడంతో ప్రభుత్వం వాయిదా వేసింది. వాస్తవానికి నోటిఫికేషన్ విడుదలై చాలా రోజులు అవుతున్నప్పటికీ పరీక్షలు నిర్వహించడానికి మాత్రం ఆలస్యం అయిందనే చెప్పాలి. తాజాగా గ్రూపు 2 పరీక్షల షెడ్యూల్ ని టీజీపీఎస్సీ విడుదల చేసింది. ఈ ఏడాది డిసెంబర్ 15, 16 తేదీలలో పరీక్షలను నిర్వహించనున్నట్టు వెల్లడించింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలు జరుగనున్నాయి. డిసెంబర్ 15న పేపర్ 1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఏబిలిటీస్ ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు జరుగనుంది. అలాగే పేపర్ 2 హిస్టరీ, పాలిటి, సోషియాలజీ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటలకు జరుగుతుంది. డిసెంబర్ 16న పేపర్ 3 ఎకానమీ అండ్ డెవలప్ మెంట్ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, పేపర్ 4 తెలంగాణ ఉద్యమం మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతుంది. ఈ తేదీలను దృష్టిలో పెట్టుకొని అభ్యర్తులు సన్నద్ధం కావాలి.

## అచ్యుతాపురం ఘటనపై ఉన్నతస్థాయి విచారణ కమిటీ : చంద్రబాబు

### మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలోని పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ కోసం కమిటీ ఏర్పాటు చేస్తామని, ఈ కమిటీలో అన్ని విభాగాలను చెందిన అధికారులు ఉంటారని, ఈ కమిటీ విడివిడిగా కాకుండా ఉమ్మడిగా తనిఖీలు నిర్వహించి నివేదికలను అందిస్తుందన్నారు. పరిశ్రమలు రావాలి.. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగాలని అదేస్థాయిలో పరిశ్రమల్లో కార్మికులు, ఉద్యోగుల భద్రత , ప్రజల భద్రతకు కూడ అంతే ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. రాంబిల్లి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. 2019-24 వరకు ఉన్న వైసీపీ పాలనలో విశాఖలో 119 సంఘటనల్లో 120 మంది మృతి చెందారని ఆరోపించారు. రెడ్ క్యాటగిరీలోని పరిశ్రమలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మీడియా సమావేశంలో మంత్రులు అనిత, సుభాష్, ఎంపీ సీఎం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎసెన్షియా కంపెనీ దుర్ఘటన అత్యంత బాధాకరం..

### మొదటి పేజీ తరువాయి

ఈ ప్రమాదంలో 17మంది దుర్మరణం చెందడం తీవ్రంగా కలచివేస్తోందన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే ప్రభుత్వం నుండి మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు పరిహారం ప్రకటించడం జరిగిందన్నారు. క్షతగాత్రులను కూడా ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. గాయపడిన వారికి ప్రభుత్వం ఇప్పటికే మెరుగైన వైద్య సేవలు అందిస్తోందని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కంపెనీ యాజమాన్యంపై ఇప్పటికే ప్రభుత్వం చట్టపరమైన చర్యలు చేపట్టిందని మంత్రి బీసీ జానర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ సన్నాసులను నమ్ముకొని రైతులు ఆగం కావద్దు: సీఎం

### మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: రూ.2 లక్షల రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం 100 శాతం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సన్నాసుల మాటలు నమ్ముకొని రైతులు ఆగం కావద్దని సూచించారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్క రైతుకి న్యాయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కొన్ని సాంకేతిక కారణాలతో కొందరికి మాత్రమే రుణాలు మాఫీ జరగలేదని, త్వరలోనే పూర్తిగా రుణాలు మాఫీ అవుతాయని పేర్కొన్నారు. ఏ ఒక్కరికి రుణం మాఫీ కాకపోయినా.. ఇక్కడ తాము ఉన్నామన్న విషయాన్ని మర్చిపోవద్దని కోరారు. "ఏ రైతుకి రుణమాఫీ రాకపోయినా మేం ఉన్నాం. కలెక్టర్ ఆఫీసుల్లో కుర్చీ వేసి ఆఫీసర్లను కూర్చోబెట్టాం. రైతు విషయంలో కొందరు దొంగ దీక్షలు చేస్తున్నారు. రైతులకు రోడ్డెక్కాల్సిన బాధ ఏమొచ్చింది? సన్నాసులను నమ్ముకొని ఆగం కావద్దు. రైతుల సమస్యలు విననప్పుడు ధర్నాలు చేయాలి. మీ సమస్యలు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తొందరపడొద్దని కర్షక సోదరులను కోరుతున్నాం. రైతుల సమస్యను ప్రభుత్వం వింటుంది. పదేళ్లు దోచుకున్న వాళ్లను, ఆరునెలల కింద బొంద పెట్టిన వారిని మళ్ళీ గ్రామాల్లోకి ఎందుకు రానిస్తున్నారు. రుణమాఫీ హామీ అమలు చేయడంతో హరీశ్ తన పదవికి రాజీనామా చేయాల్సి వస్తుందని ఇవాళ కొత్త డ్రామా మొదలు పెట్టారు. డ్రామాలో భాగంగానే దేవాలయాల వద్ద నిరసనలు చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. వారిపట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలి. రుణమాఫీ చేయడంతో బీఆర్ఎస్ నేతలకు ఏం చేయాలో పాలుపోవట్లేదు. దీంతో అబద్ధాలకు తెరతీశారు. కేటీరామారావు రుణమాఫీ విషయంలో పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. వారు రూ.లక్ష రుణం మాఫీ చేయడానికే ఆపసోపాలు పడ్డారు. అప్పటికీ అందరికీ పూర్తి చేయలేదు. కానీ మేం ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణాలను మాఫీ చేశాం" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఏపీలో న్యాయం, ధర్మం కనిపించడం లేదు..

### మొదటి పేజీ తరువాయి

టీడీపీలో ఎవరిస్థాయిలో వాళ్లే రెడ్‌బుక్ పేరిట విధ్వంసాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గురువారం, వైసీపీ లీగల్ సెల్ విభాగం సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయని, న్యాయం, ధర్మం ఎక్కడా కనిపించడం లేదని ఆరోపించారు. బాధితులు పోలీసుస్టేషన్‌కు వెళ్తే ఎదురు కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పత్రాలు కాలిపోతే వైసీపీ శ్రేణులే కారణమంటూ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఈ ఘటనలకు టీడీపీ నాయకులే చేసి ఆ నెపాన్ని వైసీపీపై రుద్దుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడిపత్రిలో పోటీ చేసిన పెద్దారెడ్డిని అడుగుపెట్టనీయకుండా టీడీపీ మూకలు దాడులు చేశారని, మురళి అనే కార్యకర్త మీద దాడులు చేసి, ఇంటిని తగలబెట్టారని వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలపై న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమని, బాధితులకు అండగా నిలబడాలని సూచించారు. వైసీపీ పాలనలో న్యాయవాదుల సంక్షేమానికి వంద కోట్ల రూపాయల కార్పస్ ఫండ్‌ను ఏర్పాటుచేశామని తెలిపారు. కొత్తగా వృత్తిలోకి వచ్చే న్యాయవాదులకు మూడు సంవత్సరాల పాటు ప్రతి ఆరు నెలలకొకసారి రూ. 30వేల చొప్పున అందించిన ఘనత వైసీపీదేనని పేర్కొన్నారు.

## దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రారంభించిన రెండో రాష్ట్రం ఏపీ.

### మొదటి పేజీ తరువాయి

స్వాతంత్ర్యం, గణతంత్ర దినోత్సవ వేడుకలకు వంద రూపాయలు, 10వేలు, 250 రూపాయలను.. 25వేలకు పెంచి ఎన్డీఏ చిత్తశుద్ధిని చూపిందని పవన్ వెల్లడించారు. గ్రామ సభలు అంటే.. సమావేశాలు కాదని.. గ్రామాల అభివృద్ధికి బాధ్యత తీసుకోవడమని పేర్కొన్నారు. గ్రామ సభల్లో అందరూ పాల్గొనాలని.. దిగ్విజయం చేయాలని పవన్ పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో గ్రామాల అభివృద్ధి చేసి చూపుతామని పవన్ పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో 40 వేల 578 కోట్ల జాతీయ ఉపాధి పథకం పనులు చేశారన్నారు. కానీ ఆ ఫలితాలు ఎక్కడా కనిపించలేదన్నారు. ఆ నిధులు సద్వినియోగం చేయలేదని పవన్ పేర్కొన్నారు. రూ.240 కోట్ల పై చిలుకు నిధులు పంచాయతీల నుంచి వచ్చేవన్నారు. 2019-23 కి 170 కోట్లు మాత్రం పంచాయతీల నుంచి ఆదాయం తగ్గించారన్నారు. వాటి కాళ్ల మీద అవి నిలబడేలా పంచాయతీల్లో ఆర్థికాభివృద్ధి సాధిస్తామని పవన్ పేర్కొన్నారు. ప్రతి పంచాయతీకి ఒక యూనిక్ బృందాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న పంచాయతీల్లో అక్కడ ఉన్న ప్రత్యేకతలను గుర్తించి.. వాటికి మార్కెటింగ్ పెంచేలా గ్రామ సభల్లో చర్చ చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో మార్పు కోసం ఓట్లు వేసేందుకు బాధ్యతతో ప్రజలు తరలి వచ్చారన్నారు. అదే విధంగా ఈ గ్రామ సభలకు కూడా తరలి వచ్చి.. మీ ఆలోచనలు పంచుకోవాలని పవన్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# పోలాండ్ నుంచి ఇజ్రాయెల్, రష్యాకు ప్రధాని

### మొదటి పేజీ తరువాయి



రెండు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ మొదటగా పోలాండ్ లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో.. ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఘర్షణలపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి సమస్యనైనా యుద్ధభూమిలో కాకుండా సంభాషణలు, దౌత్యం ద్వారా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ఉక్రెయిన్ మరియు పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఘర్షణలు మనందరికీ తీవ్ర ఆందోళన కలిగించే విషయమని ప్రధాని మోడీ పేర్కొన్నారు. యుద్ధభూమిలో ఏ సమస్యకూ పరిష్కారం లభించదని భారత్ దృఢంగా విశ్వసిస్తోందని మోడీ చెప్పారు. మరోవైపు.. భారత్ తన స్నేహపూర్వక దేశాలతో చర్చలకు అన్ని విధాలా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందని ప్రధాని మోడీ తెలిపారు. తాము చర్చలు, దౌత్యానికి మద్దతు ఇస్తున్నామని ప్రధాని మోడీ అన్నారు. ఉగ్రవాదంపై పోరు కూడా అవసరమని భావిస్తున్నాం.. ఇది ప్రపంచ సవాలు, దీని కోసం అందరూ కలిసి రావాలని మోడీ సూచించారు.

అరె బాబు ఏంట్రా ఇది.. పోస్టుమార్టం గదిలో అదేం పనిరా..!

పోలాండ్ తర్వాత ప్రధాని మోడీ ఉక్రెయిన్‌లో కూడా పర్యటించడం గమనార్హం. ఉక్రెయిన్ పర్యటనకు ముందు ప్రధాని మోడీ బుధవారం మాట్లాడుతూ.. సమస్యాత్మక ప్రాంతంలో శాంతికి భారతదేశం మద్దతు ఇస్తుందని తెలిపారు. ఇది యుద్ధ యుగం కాదని.. ఏదైనా వివాదాన్ని దౌత్యం, చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని పునరుద్ఘాటించారు. పోలాండ్ రాజధానిలో భారతీయ కమ్యూనిటీ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోడీ మాట్లాడుతూ.. "దశాబ్దాలుగా భారతదేశం యొక్క విధానం అన్ని దేశాల నుండి దూరం పాటించడం. అయితే అన్ని దేశాలకు దగ్గరగా ఉండాలనేది నేటి భారత విధానం" అని పేర్కొన్నారు. నేటి భారతదేశం అందరితో కనెక్ట్ అవ్వాలని కోరుకుంటోందని మోడీ అన్నారు. నేటి భారతదేశం అందరి అభివృద్ధి గురించి మాట్లాడుతుంది.. నేటి భారతదేశం అందరితో ఉందని, ప్రతి ఒక్కరి ప్రయోజనాల గురించి ఆలోచిస్తుందని, ఏ దేశమైనా సంక్షోభాన్ని ఎదుర్కొంటే ముందుగా ఆదుకునేది భారత్ అని మోడీ చెప్పారు. "ప్రపంచంలో ఎక్కడైనా భూకంపం లేదా ఏదైనా విపత్తు సంభవించినట్లయితే, భారతదేశానికి ఒకే ఒక మంత్రం ముందు మానవత్వం" అని ఆయన అన్నారు.

రుణమాఫీలో కటింగ్ పెడితే.. రైతుభరోసాలో కూడా కటింగ్‌లు పెడుతాడు

కాగా.. ప్రధాని మోడీ రేపు (ఆగస్ట్ 23న) ఉక్రెయిన్ వెళ్లనున్నారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఏర్పడిన తర్వాత ఉక్రెయిన్‌లో పర్యటించనున్న తొలి భారత ప్రధాని మోడీనే. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ ఉక్రెయిన్‌లో పర్యటించనున్నారు. వివాదానికి శాంతియుత పరిష్కారంపై తన అభిప్రాయాలను ఉక్రెయిన్ అధినేతతో పంచుకుంటానని మోడీ చెప్పారు. మోడీ మాస్కో పర్యటనకు దాదాపు ఆరు వారాల తర్వాత కీవ్‌లో పర్యటించనున్నారు. అయితే.. మోడీ మాస్కో పర్యటనను అమెరికా, కొన్ని పాశ్చాత్య మిత్రదేశాలు విమర్శించాయి.

# తిరుమలలో ప్రత్యేక దర్శనాలు రద్దు..

### మొదటి పేజీ తరువాయి



తిరుమల శ్రీవారి దర్శనం కోసం ప్రతిరోజు వేలాది మంది భక్తులు వెళ్తుంటారు. సర్వదర్శనంతో పాటు రూ.300, బ్రేక్ దర్శనం అందుబాటులో ఉంటుంది. వీఐపీలు, వీవీఐపీల సిఫార్సు లేఖలపై ప్రత్యేక దర్శన సదుపాయం కల్పిస్తారు. అయితే అక్టోబర్‌లో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో పది రోజుల పాటు అన్ని రకాల ప్రత్యేక దర్శనాలను రద్దు చేస్తున్నట్లు టీటీడీ అధికారులు ప్రకటించారు. అక్టోబర్ 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో జరిగే ఆర్జిత సేవలతో పాటు బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు టీటీడీ ప్రకటించింది. శ్రీవారి బ్రహ్మోత్సవాలను అక్టోబర్4వ తేదీ నుంచి అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ అన్ని రకాల ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే టీటీడీ ఈవో వెంకయ్య చౌదరి అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శ్రీవారి వార్షిక బ్రహ్మత్సవాల సందర్భంగా తిరుమలలో అధిక రద్దీ ఉంటుంది. భక్తులు సాధారణ రోజులకంటే రెట్టింపు సంఖ్యలో వస్తారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక దర్శనాలను రద్దు చేయాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. అలాగే వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐలు, చిన్నపిల్లల తల్లిదండ్రులతో సహా అన్ని ప్రత్యేక దర్శనాలను రద్దు చేసినట్లు టీటీడీ అధికారులు ప్రకటించారు.

అచ్యుతాపురం ఘటన బాధాకరం బ్రహ్మోత్సవాలు ఇలా..

అక్టోబర్4న ధ్వజారోహణతో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 8వ తేదీన గరుడసేవ, 9న స్వర్ణరథం, 11న రథోత్సవం, 12న చక్రస్నానం నిర్వహిస్తారు. ధ్వజరోహణ సందర్భంగా ధ్వజస్తంభంపై గరుడ పతాకం ఎగురవేసి ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు. వేద పండితులు మంత్రాలతో దర్భ చాపను ధ్వజస్తంభం చుట్టూ చుడతారు. దర్భతో పేనిన తాడును ధ్వజస్తంభంపై వరకు చుడతారు. వీటి తయారీ కోసం టీటీడీ అటవీశాఖ 2 వారాల ముందునుంచే కసరత్తు చేస్తుంది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం 8గంటలకు, సాయంత్రం 7 గంటలకు వాహన సేవలు ఉంటాయి.

**ఫార్మా కంపెనీలో జరిగిన ఘటన తీవ్రంగా కలచివేసింది సిఫార్సు లేఖలపై..**

శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి సిఫార్సు లేఖలను టీటీడీ అధికారులు స్వీకరించరు. పది రోజుల పాటు భక్తులంతా సర్వదర్శనం క్యూలైన్‌లోనే శ్రీవారిని దర్శనం చేసుకోవల్సి ఉంటుంది. ఒకవేళ ఎవరైనా వీవీఐపీలు స్వయంగా వస్తే మాత్రం వారికి ప్రోటోకాల్ ప్రకారం దర్శనం కల్పిస్తారు.

# మీ తాత ముత్తాతలు దిగొచ్చినా ఏం చేయలేరు..



బీఆర్ఎస్ నాయకులపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. బీజేపీ దేశ సంపదను దోచుకుంటున్నా.. బీఆర్స్ అనుకూలంగా ఉందని విమర్శించారు. జేపీసీపై బీఆర్ఎస్ విధానం స్పష్టం చేయాలన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని.. మీ తాత ముత్తాతలు దిగొచ్చినా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏం చేయలేరని సవాల్ విసిరారు. రాజీవ్ విగ్రహంపై చేయి వేస్తే వీపు చింతపండు చేస్తామని హెచ్చరించారు. ఎవడు తొలగిస్తాడో రావాలని.. తేదీ చెప్పాలని సవాల్ విసిరారు. ఈడీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. పదేళ్ల తరువాత ఈ సన్నాసులకు తెలంగాణ తల్లి గుర్తొచ్చిందని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కనిపించే తెలంగాణ తల్లి సోనియమ్మ అని.. ఆమె జన్మదినం డిసెంబర్ 9న సచివాలయం లోపల తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. తాము తెలంగాణ తల్లికి నిజమైన వారసులమని నిరూపించుకుంటామన్నారు. రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. ఈ సన్నాసులను నమ్ముకుని రైతులు రోడ్డెక్కొద్దని కోరారు. పదేళ్లు మిమ్మల్ని దోచుకు తిన్న ఈ బీఆర్ఎస్ దోపిడీ దొంగలను నమ్మొద్దన్నారు. పదేళ్లలో వాళ్లు ఇచ్చింది ఎంత.. పది నెలల్లో తాము ఇచ్చింది ఎంత చర్చకు సిద్ధమన్నారు. రాజీనామా చేయాల్సి వస్తుందని హరీష్ డ్రామాలు చేస్తున్నారని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 39లో 9 కూడా మిగలవని జోస్యం చెప్పారు. "అదానీ కుంభకోణంపై చట్ట సభల్లో సమాధానం ఇవ్వకుండా మోదీ పారిపోయారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2014 వరకు ప్రధానులు చేసిన అప్పు రూ.55 వేల కోట్లు. పదకొండేళ్లలో ప్రధాని మోదీ చేసిన అప్పు లక్షా 15 వేల కోట్లు. 16 మంది ప్రధానులు చేసిన అప్పు కంటే మోదీ రెండింతలు అప్పులు చేశారు. దేశంలో సాగునీటి ప్రాజెక్టులు తీసుకొచ్చిన ఘనత పండిట్ జవహర్ లాల్ నెహ్రూది. బ్యాంకుల జాతీయకరణతో ఇందిరమ్మ పేదలకు బ్యాంకులను అందుబాటులోకి తెచ్చారు. సాహసోపేత నిర్ణయంతో పేదలకు భూములు పంచిన ఘనత ఇందిరమ్మది. దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీ గారు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ ప్రవేశ పెట్టిన మహానేత రాజీవ్ గాంధీ. హమ్ దో.. హమారే దో అన్నట్లు మోదీ అమిత్ షా వ్యవహారం ఉంది. ప్రపంచాన్ని దోచుకునేలా ఆ ఇద్దరి వ్యవహార శైలి ఉంది. దుష్టచతుష్టయం దేశాన్ని దోచుకుంటోంది. సెబీ చైర్ పర్సన్ తక్షణమే రాజీనామా చేయాలి.. లేకపోతే కేంద్రమే ఆమెను తొలగించాలి.. జరిగిన కుంభకోణంపై ఈడీ విచారణ చేపట్టాలి. ఎంత గొప్ప స్థానంలో ఉన్నా పార్టీ పిలుపునిస్తే పాటించాల్సిందే.. అందుకే నేను ముఖ్యమంత్రినైనా ఒక కార్యకర్తగా నిరసన కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చా. దేశానికి బీజేపీ ముప్పుగా మారింది.. ఈ ముప్పును తొలగించాల్సిన బాధ్యత ప్రతీ కాంగ్రెస్ కార్యకర్తపై ఉంది. కుంభకోణంపై బీఆర్ఎస్ నేతలు బీజేపీని ఎందుకు ప్రశ్నించడం లేదు.. వాళ్లు విలీనమైతరో మలినమైతరో మాకు సంబంధం లేదు. బీజేపీని కేసీఆర్ ఎందుకు ప్రశ్నించడం లేదు. ట్విట్టర్ టిల్లు కేటీఆర్ ఈ దోపిడీపై ఎందుకు మాట్లాడటం లేదు. దేశ సంపదను దోచుకుంటున్న బీజేపీకి బీఆర్ఎస్ అనుకూలం అనడానికి ఇది నిదర్శనం. జేపీసీపై బీఆర్ఎస్ విధానం స్పష్టం చేయాలి.." సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# భద్రతా లోపాలను ఉపేక్షించం.. కంపెనీలకు చంద్రబాబు వార్నింగ్..!

రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు ఎంత అవసరమో.. కంపెనీలు భద్రతా ప్రమాణాలు పాటించడం అంటే అవసరమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టంచేశారు. అనకాపల్లి జిల్లాలో పర్యటించిన ఆయన అచ్యుతాపురం ఎసెన్సియా ఫార్మా పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై జిల్లాకు చెందిన అధికారులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ప్రమాదకరం చాలా బాధాకరమని, దురదృష్టకరమని చంద్రబాబు పేర్కొన్నారు. ఎసెన్సియా ఫార్మా రెడ్ కేటగిరీ పరిశ్రమని, ఈ ప్రమాదంలో17మంది చనిపోయారన్నారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం కింద చెక్కులు ఇవాళే పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. పరిహారాన్ని కంపెనీ ద్వారానే చెల్లిస్తున్నామన్నారు. వేపర్ క్లౌడ్ ఎక్స్ ప్లో జన్ కారణంగా ప్రమాదం జరిగిందన్నారు. కంపెనీ సరైన ఎస్‌వోపీ ఫాలో అవ్వలేదని స్పష్టమవుతుందన్నారు. సరైన భద్రతా చర్యలు తీసుకోలేదని, పరిశ్రమలు తప్పులు చేస్తే ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయో చూశామన్నారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.50 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.25 లక్షల నష్టపరిహారం ప్రకటించామన్నారు. కంపెనీలో భద్రతా లోపాలు స్పష్టంగా కనిపించాయని చంద్రబాబు తెలిపారు. గడిచిన 5 ఏళ్ల లో ఉమ్మడి విశాఖపట్టణం జిల్లాలో 119 ప్రమాదాలు జరిగాయని, 120 మంది మృతి చెందారన్నారు. నాలుగేళ్ల క్రితం ఎల్‌జి పాలిమర్స్ ఘటన లో విషవాయువులు లీకయ్యాయన్నారు. అంత తీవ్రత ఉన్న విషవాయువు కానప్పటికీ ప్రమాదకర రసాయనాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఎల్‌జి పాలిమర్స్ ఘటనలో హైపవర్ కమిటీ వేసినా.. పటిష్ట చర్యలు తీసుకోలేదన్నారు.

## జనవరి నుంచి తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం: మంత్రి ఉత్తమ్

### మొదటి పేజీ తరువాయి



సచివాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశానికి రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి హాజరయ్యారు. పౌరసరఫరాలశాఖకు సంబంధించిన కార్యకలాపాలపై ఉన్నత స్థాయి సమీక్ష చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల వాగ్దానంలో ఈ పథకం అత్యంత కీలకమని ఉద్ఘాటించారు. నాణ్యమైన బియ్యం వినియోగదారులకు అందించడం ప్రాధాన్యత అని వివరించారు. అవసరమైన చోట రాయితీ ధరలకు గోధుమలు కూడా సరఫరా చేయాలని కూడా అధికారులను ఆదేశించారు. పీడీఎస్ బియ్యం దారి మళ్లిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేషన్ డీలర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించి వారికి ప్రోత్సాహకాలు అందజేస్తుందని హామీ ఇచ్చారు. చౌక ధరల దుకాణాల్లో 1,629 ఖాళీలు ఉన్నాయని ఆరా తీసిన ఉత్తమ్..వెంటనే భర్తీ చేయాలని అధికారులను కోరారు. వివిధ సమస్యలపై 10 రోజుల్లో సమగ్ర నివేదిక అందజేస్తామని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ మంత్రికి హామీ ఇచ్చారు.

## కోల్‌కత్తా ఘటనపై ప్రధాని మోదీకి దీదీ లేఖ..

### మొదటి పేజీ తరువాయి

మోదీని కోరారు. "దేశంలో వనితలపై జరుగుతున్న హత్యాచార ఘటనలను మీ దృష్టికి తీసుకువస్తున్నా. దేశంలోని చాలా ప్రాంతాల్లో మహిళలపై దాడులు పెరుగుతున్నాయి. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.. దేశవ్యాప్తంగా దాదాపు రోజుకు 90 అత్యాచారాలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితి భయాందోళనలు కలగజేస్తోంది. ఇలాంటి ఘటనలు సమాజం విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. ఈ దురాగతాలకు ముగింపు పలకడం ద్వారా మహిళలు తాము సురక్షితంగా, భద్రంగా ఉన్నామని భావన కల్పించేలా చేయడం మనందరి కర్తవ్యం. ఘోర నేరాలకు పాల్పడిన వారికి తగిన శిక్షలు విధించేలా కఠినమైన చట్టం తీసుకురావాలి. సున్నితమైన ఈ సమస్యను సమగ్ర పద్ధతిలో పరిష్కరించాల్సిన అవసరం ఉంది. అత్యాచార కేసుల్లో సత్వర విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టుల ఏర్పాటును చట్టంలో చేర్చాలి. సత్వర న్యాయం జరగాలంటే కేసుల విచారణ 15 రోజుల్లో పూర్తి చేయాలి" అని దీదీ తన లేఖలో పేర్కొన్నారు. ఈ కేసును విచారించిన తీరుపై మమతా బెనర్జీ సర్కార్ ఇప్పటికే తీవ్ర విమర్శలు ఎదుర్కుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దీదీ సర్కార్‌పై ప్రజాగ్రహం పెరిగిపోతోందని పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. న్యాయం చేయాల్సింది పోయి.. దీదీనే స్వయంగా నిరసనలు చేయడం పట్ల నిరసనకారులు మండిపడుతున్నారు. దీంతో ఈ కేసు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని దర్యాప్తు సంస్థ సీబీఐ తన పరిధిలోకి తీసుకుంది.

# 2026లోనే శాసనసభ స్థానాల పెంపు....స్పష్టం చేసిన కేంద్రం..!!

## ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో శాసనసభ స్థానాల పెంపు 2026లోనేనని కేంద్రం స్పష్టం చేసింది..!!




వికారాబాద్ జిల్లా ఆగస్టు 22 జనం రిపోర్టర్ : రాజ్యాంగంలోని ఆర్టికల్ 170 (3) ప్రకారం 2026లోని జనాభా లెక్కల అనంతరమే ఏపీలో 175 నుంచి 225 శాసనసభ స్థానాలు తెలంగాణలో 119 నుంచి 153 శాసనసభ స్థానాలకు పెంపు నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడే ఎస్సీ, ఎస్టీ స్థానాల పునఃసర్దుబాటు ఆంధ్రప్రదేశ్ పునర్విభ జన చట్టం -2014ను న్యాయమంత్రిత్వ శాఖ ద్వారా మార్చి1, 2014న గెజిట్ లో ప్రచురించినట్లు వివరించింది. లోక్ సభలో తెరాస ఎంపీ అడిగిన ప్రశ్నలకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి హరిభాయ్ చౌదరి ఈ మేరకు లిఖిత పూర్వకంగా సమాధానం తెలిపారు.

# తాటిఆకుల గూడెం పంచాయతీలో ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమం



జీలుగుమిల్లి ఆగస్టు 22 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటి ఆకుల గూడెం పంచాయతీలో ఉపాధి హామీ పథకం ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమం లో భాగంగా ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటియకులాగూడెం పంచాయతీ నందు మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి పర్యావరణ అభివృద్ధి చెయ్యాలి అలాగే ఇంటికి ఒక మొక్క నాటాలి అని ఏలూరు జిల్లా జనసేన అధ్యక్షులు గద్దం మణుగు రవి కుమార్ మాట్లాడారు ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు జనసేన జిల్లా కార్యదర్శి కరటం సాయి, సర్పంచ్,వనమా రాంబాబు, సెక్రటరీ వీరలక్ష్మి , దుర్గ రావు, వెంకన్నబాబు, కాసిన రాజు మొదలగు వారు మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొవటం జరిగింది

# ద్వారక నగర్ కాలనీలో అధ్వానంగా మారిన రోడ్ల దుస్థితి



కుతుబుల్లాపూర్, ఆగస్టు 22 జనం రిపోర్టర్ : కుతుబుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారంలోని ద్వారక నగర్ కాలనీలో రోడ్ల పరిస్థితి దారుణంగా మారింది, పట్టించుకోని, అధికార యంత్రాంగం, రోడ్లపై దృష్టి పెట్టాలని అధికారులను కోరిన దరువు అంజన్న , కాలనీ రోడ్లకు నిధులు సాంక్షన్ అయినప్పటికీ పట్టించుకోని అధికారులు, అధికారులు ప్రశ్నించగా రేపు మాపు అంటూ పొడిగిస్తున్నారు, ఈ రోడ్లపై అధికారులు దృష్టి పెట్టి పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు, ఇట్టి రోడ్ల విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు, అధికారులకు ఈ ద్వారక నగర్ కాలనీ యొక్క రోడ్లను త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు, ఇట్టి కాలనీవాసులు దరువు అంజన్న, శేఖర్, హనుమంత్ రెడ్డి, మహేందర్, రామరాజు, శ్రీశైలం కోరుతున్నారు

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టండి

## బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాకిటి ఆంజనేయులు డిమాండ్



అమరచింత వనపర్తి జిల్లా ఆగస్టు 22 జనం రిపోర్టర్ : పట్టపగలు అడ్డగోలుగా ఇసుక దందా నడుస్తున్న పోలీసు రెవెన్యూ శాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాకిటి ఆంజనేయులు ఆరోపించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మక్తల్ ఎస్ఐ ఫోన్ కి ఫోను చేసిన. 100కు డయల్ చేసిన స్పందన లేదని ఆరోపించారు.ఆ లొకేషన్ కు పోలీసులు వచ్చి ఆ రెండు వెహికల్స్ ను మక్తల్ పోలీస్ స్టేషన్ కు తరలించారని ఆయన తెలిపారు.మఖ్తల్ మండలం చందాపూర్ దాస దొడ్డి టర్నింగ్ దగ్గర ఉదయం 11:00 గంటలకు ఇసుక డ్రంపు దాసరపల్లి నుండి నారాయణపేట జిల్లా కు తరలిస్తున్న ఇసుక మాఫియాను ఆన్లైన్ పేరుతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. దీనికి సహకరిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. కొంతమంది ఆ ప్రజా ప్రతినిధి పేరు చెప్పి యదేచ్చగా రాత్రి పాలు తేడా లేకుండా అక్రమార్జన ధ్యేయంగా ఇసుకను తరలిస్తూ లక్షల రూపాయలు సంపాదిస్తున్నారని ఆరోపించారు.స్వయంగా అక్కడికి వెళ్లి వాహనాలు ఆపితే కానీ అధికారులు అక్కడికి రాలేదంటే ఏ విధంగా దందా నడుస్తుందో తెలుసుకోవచ్చని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఆయన డిమాండ్ చేశారు లేదంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.


# శ్రీ నాగేంద్ర స్వామి దేవస్థానం ఆదాయం1.05 లక్షలు.



పొన్నూరు ఆగస్టు 22 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు మండలం కట్టెంపూడి గ్రామ శివారు జి బి సి రోడ్డు ప్రక్కన వేంచేసి ఉన్న శ్రీ నాగేంద్ర స్వామి దేవస్థానం2 హుండీ లు లెక్కింపు గురువారం జరిగింది. బాపట్ల దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్యామల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరగగా రూ 1.05.152 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆమె తెలిపారు. దేవస్థానం మేనేజర్ శ్రీనివాసరావు తోపాటు స్థానిక భక్తులు, అర్చక స్వాములు పాల్గొన్నారు.

# త్వరలో చొక్కాకుల బంధ తొలగింపుకు చర్యలు అధికార యంత్రాంగం సిద్ధం..!

## కబ్జాదారులు కు నోటీసులుజారీ




శ్రీకాకుళం ఆగస్టు 22 జనం రిపోర్టర్ : రూరల్ మండలం ఆమదాలవలస మున్సిపాలిటీ చింతాడ రెవిన్యూ పరిధి ఆరో వార్డు సప్త పురాలు కె.మన్నయ్య పేట గ్రామంలో చొక్కాకుల బంధ ప్రభుత్వం స్థలం సర్వేనెంబర్ 290 ఐదు ఎకరాల అరవై సెంట్లు కబ్జా కోరల్లో చిక్కి శూల్యమైంది. పలుమార్లు రైతులు ఫిర్యాదు చేశారు తొలగించమని ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించారు కానీ తొలగించలేదు ఇప్పటివరకు సకాలంలో సాగునీరు అందడంలేదని రైతులు తో పాటు గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు .స్పందనలో రైతులు పిర్యాదు మేరకు జిల్లా అధికార యంత్రాంగ ఆదేశాలతోరెవెన్యూ మున్సిపల్ అదికారులుతో అక్రమణ దారులకు ఆక్రమించిన స్థలాలను వారం రోజుల్లో ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేశారు. లేని యెడల అధికార యంత్రాంగంతో తొలగించి దానికి అయినటువంటి ఖర్చు కబ్జాదారుల దగ్గరే వసూలు చేస్తామని తెలియజేస్తూ పలు సెక్షన్లతో హెచ్చరిస్తూ తెలియ జేశారు. అందులో భాగంగా కబ్జాదారులు గ్రామం లో గ్రామం బయట పంట పొలాల్లో దౌర్జన్యాలు అడ్డదిడ్డంగా వాదించడం బెదిరించడం ఇంకా ఏవైనా సంఘటనలు జరిగినట్లయితే ముందుగా కబ్జాదారులపై కఠినంగా చట్టపరమైన చర్యలు చేపట్టాలని గ్రామంలో వున్న రైతులతో పాటు గ్రామస్తులుముక్తకంఠంతో కోరుతున్నారు.

# ఆర్వోఆర్ ముసాయిదా బిల్లు పై సలహాలను అందజేయాలి....

-నిపుణులు అందించిన ప్రతి సలహాను సిసిఎల్ఏ కు నివేదిస్తాం....

-నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై చర్చ కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....




రామగుండం ఆగస్టు 22 జనం రిపోర్టర్ : భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై సలహాలు సూచనలను అందజేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో



అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, డిసిపి ఎం.చేతనతో కలిసి రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు, విద్యావేత్తలు, న్యాయవాదులు, నిపుణులతో నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై చర్చ కార్యక్రమం నిర్వహించారు. నూతన ఆర్వోఆర్ చట్టం 2024 ముసాయిదా బిల్లు లో పేర్కొన్న అంశాలు, ఈ బిల్లు తీసుకురావడంలో గల ఉద్దేశం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ. భూ సమస్యల పరిష్కారం కోసం నూతన ఆర్వోఆర్ చట్టం రూపొందించాలని ప్రభుత్వం సంకల్పించిందని, దేశంలో వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమమైన భూ రికార్డుల నిర్వహణను పరిశీలించిన నిపుణుల బృందం నూతన ఆర్వోఆర్ 2024 ముసాయిదా బిల్లును రూపొందించిందని కలెక్టర్ తెలిపారు. నూతన చట్టం రూపకల్పనలో విస్తృతంగా ప్రజలను భాగస్వామ్యం చేయాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు, నేడు చర్చ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. భూ రికార్డుల నిర్వహణకు మెరుగ్గా ఉండే విధంగా ముసాయిదా బిల్లు పై రైతు సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు ( రిటైర్డ్‌సర్వీస్) తమ సూచనలను అందజేయాలని కలెక్టర్ కోరారు. నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై సలహాలు సూచనలు ఏమైనా ఉంటే రాతపూర్వకంగా 2,3 రోజులలో కలెక్టరేట్ కార్యాలయానికి అందిస్తే, వాటిని ఒక నివేదిక రూపంలో సిద్ధం చేసి తుది చట్ట రూపకల్పన కోసం సీసీఎల్ఏ కు అందజేస్తామని కలెక్టర్ అన్నారు. చర్చ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు సుదర్శన్, శంకరయ్య, న్యాయవాదులు శశి భూషణ్ ,సాయిల్ రెడ్డి , టీఎన్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్ తమ సూచనలు సలహాలు తెలిపారు. గ్రామంలోని ఆబాది భూముల రికార్డులు అప్డేట్ చేయాలని, సాధా బైనమా భూముల రిజిస్ట్రేషన్ రుసుం వసూలు చేయాలని, పోజిషన్ కాలం ఉండాలని, అప్పిలేట్ అథారిటీ ఆర్డిఓ స్థాయిలో ఉండాలని అన్నారు. చర్చ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి




తహసిల్దార్ రాజ్ కుమార్ నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై పలు సూచనలు చేశారు. 1971 సంవత్సరంలో ఆర్వోఆర్ చట్టం తెస్తే 1989 లో రూల్స్ అందించారని, 2020 ఆర్వోఆర్ చట్టానికి ఇప్పటివరకు రూల్స్ తయారు చేయలేదని, నూతన ఆర్వోఆర్ చట్టం 2024 అమలు చేసిన నెలరోజుల లోపల రూల్స్ రూపొందించాలని తెలిపారు. నూతన ఆర్వోఆర్ చట్టం అమలు కోసం ప్రతి గ్రామంలో రెవెన్యూ ఉద్యోగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, భూ సమస్యల అప్పిలేట్ అథారిటీ జిల్లా స్థాయిలోనే ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఈ చర్చ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, వి.హనుమా నాయక్, తహసిల్దార్ లు, నిపుణులు, న్యాయవాదులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బొబ్బిలి పేట గ్రామంలో స్మశాన వాటిక లో బోరు ఏర్పాటు



ఆగస్టు 22 జనం రిపోర్టర్ : ఆమదాలవలస మండలం బొబ్బిలి పేట గ్రామంలో ని స్మశాన వాటిక వద్ద ఈరోజు సర్పంచ్ జి. రమణమూర్తి ఆధ్వర్యంలో బోరును తవ్వించారు. గ్రామంలో ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలు నిర్వహించిన తర్వాత ఇతర అవసరాలకు నీరు అందుబాటులో ఉండేది కాదు. ఈ సమస్య గ్రామ సమస్య కావడంతో ప్రజలకు అందుబాటులోకి బోరును ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. సర్పంచ్ తో పాటు బిజెపి మండల అధ్యక్షుడు చింతాడ అప్పారావు. గ్రామ కార్యదర్శి బి పూర్ణిమ. వార్డు మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆముదాలవలస నియోజకవర్గం అభివృద్ధి పనులు నిధులు మంజూరుకు సీఎంకు వినతి ఎమ్మెల్యే కూన



ఆగస్టు 22 జనం రిపోర్టర్ : ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడుని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అమరావతిలో బుధవారం కలిసి పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. నాలుగు మండలాల డిగ్రీ జూనియర్ కళాశాలకు శాశ్వత భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే బూ ర్జ మండలం నారాయణ పుర ఆనకట్ట తిరిగి ఆధునికరణ పనులకు నిధులు మంజూరు చేయాలని పేర్కొన్నారు.

# సీఐగా బాధ్యతలు స్వీకరణ



ఆమదాలవలస ఆగస్టు 22 జనం రిపోర్టర్ : సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పి.సత్యనారాయణ బుధ వారం విధి నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా ఎల్లంపేట పోలీస్ స్టేషన్ నుంచి ఆమదాలవలసకు బదిలీపై వచ్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపుతూ అలాగే. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు. ఇక్కడ పని చేసిన సీఐ దివాకర్ యాదవ్ విశాఖపట్నం బదిలీపై వెళ్లారు

# మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం



పొన్నూరు ఆగస్టు 22 జనం రిపోర్టర్ : కొణిదల శివశంకర వరప్రసాద్ పుట్టినరోజు పురస్కరించుకొని పొన్నూరు ఎన్టీరంగా విగ్రహం దగ్గర మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులు జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, పొన్నూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల సాంబశివరావు, తోట ప్రసాద్ జనసేన పార్టీ నాయకులు వీర మహిళ అరుణశ్రీ, యరసాని నాగభూషణం పొన్నూరు పట్టణ అధ్యక్షులు కరిముల్లా, మండల అధ్యక్షులు సుబ్బారావు ,ఎలవర్తి వెంకటేశ్వర్లు సింగంశెట్టి శంకర్ మెడికల్ షాప్ పవన్ రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు యన్నం నాయుడు, బిజెపి నాయకురాలు విజయలక్ష్మి ఆర్యవైశ్య సంఘ మహిళ నాయకులు మద్ది పద్మజ, పద్మజ మోహన్ లక్ష్మి పూజిత, లక్ష్మీ, జయశ్రీ, దీక్షిత చౌదరి శ్రీనివాసరావు మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ టీం సభ్యులు చిలకపాటి సింహాద్రి పందిటి భాస్కర్ గోపి కొసన శ్రీనివాస్ సిద్ధ బత్తుల రామకృష్ణ బంక రవీంద్రబాబు పోలిశెట్టి విజయకుమార్ విష్ణు మొలకల సత్యం తదితరులు పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి రక్తదాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మన్యం ధీరుడు పోస్టర్ ఆవిష్కరణ

-హీరో ఆర్.వి.వి.సత్యనారాయణ అభినందించిన మంత్రి కందుల దుర్గేష్

- బాహుబలి రేంజ్ లో చిత్రం సూపర్ హిట్ అవుతుంది

- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్



విశాఖపట్నంఆగస్టు 22 జనం రిపోర్టర్ : ఒక త్రిబుల్ ఆర్, ఒక బాహుబలి, ఒక మగధీర రేంజ్ లో మన్యం ధీరుడు చిత్రం కూడా ఘనవిజయం సాధిస్తుందని.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. మన్యం ధీరుడు చిత్ర పోస్టర్ను గురువారం హెూటల్ నోవాటెల్లో రాష్ట్ర పర్యాటక సంస్కృతి మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి.వి.రామ్ మాట్లాడుతూ.. తన మిత్రుడు విశాఖ నగరానికి చెందిన ఆర్.వి.వి.సత్యనారాయణ నిర్మించిన చిత్రం అల్లూరి సీతారామరాజు చరిత్రను ప్రతిభందిస్తుందన్నారు. మంచి చిత్రాలకి ఆదరణ ఎప్పుడూ ఉంటుందని.. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ త్రిపుల్ ఆర్, మగధీర, బాహుబలి లాంటి విజయవంతమైన చిత్రాలని ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి సినిమాలు ప్రోత్సహించాలి మరియు రాయితీలు ఇవ్వాలని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ ను రామ్ కోరారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఇలాంటి సినిమాలు తప్పకుండా ప్రోత్సహిస్తామని సినిమా ట్రైలర్ చాలా అద్భుతంగా ఉందని మన్యం ధీరుడు నిర్మాత మరియు హీరో ఆర్.వి.వి.సత్యనారాయణ అభినందించారు. పోస్టర్ ఆవిష్కరణలో మన్యం ధీరుడు నిర్మాత మరియు హీరో ఆర్.వి.వి.సత్యనారాయణ, జనసేన డాక్టర్ సెల్ చైర్మన్ బొడ్డేపల్లి రఘు, తెలుగు శక్తి యువత అభివృద్ధి సలహాదారు వి.వంశీ బాబు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ల ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం.




పొన్నూరు ఆగస్టు 22 జనం రిపోర్టర్ : పశు సంచార అంబులెన్స్ (1962) వాహనాల్లో ఖాళీగా ఉన్న పైలెట్లు (డ్రైవర్స్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మేనేజరు కృష్ణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పైలట్ పోస్టుకు పదో తరగతి ఉత్తీర్ణత, హెవీ లైసెన్సు లేదా బ్యాడ్జి లైసెన్స్ ఉండాలని, రెండేళ్ల అనుభవంతో పాటు 35 సంవత్సరాలు మించకూడదన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల తేది28, 29న ఉదయం 9 గంటలకు గుంటూరు జిల్లా, పాత పొన్నూరు పశుసంవర్ధక ఆసుపత్రి కార్యాలయంలో 1962 ఆఫీస్ లో ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలు కొరకు 9849316076 నంబరును సంప్రదించాలని జిల్లా మేనేజరు కృష్ణ టియల్ బొనిగల ప్రసన్నకుమార్ కోరారు.

# ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి:

## అధికారులకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన ఆదేశాలు



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,ఆగస్టు 22 జనం రిపోర్టర్ : ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ సృజన.. జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనాతో కలిసి జాతీయ రహదారులు, రైల్వేలకు సంబంధించి వివిధ ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఎన్‌హెచ్-165 జీ- గ్రీన్ ఫీల్డ్ అలైన్‌మెంట్, ఎన్‌హెచ్‌ఏఐ-216హెచ్ (పెడన-విసన్నపేట), ఎన్‌హెచ్-16 (బెంజ్ సర్కిల్ సర్వీస్ రోడ్డు), ఎన్‌హెచ్-65 (నందిగామ-కంచికచర్ల బైపాస్), ఎన్‌హెచ్-221 (విజయవాడ-భద్రాచలం), ఎన్‌హెచ్-65 (విజయవాడ-హైదరాబాద్ సెక్షన్)లకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియపై చర్చించారు. భూ సేకరణ విస్తీర్ణం, అవార్డు పాస్ వివరాలతో పాటు ప్రస్తుతం ప్రక్రియ ఏ దశలో ఉందనే వివరాలను పరిశీలించారు. ప్రక్రియ ఎంతమేర పూర్తయింది? మిగిలిన ప్రక్రియను పూర్తిచేసేందుకు ఏవైనా సమస్యలున్నాయా? వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలు తదితరాలపై ఆయా ప్రాంతాల ఆర్‌డీవోలు, తహసీల్దార్లతో చర్చించారు. నిర్దేశ గడువులోగా భూ సేకరణ ప్రక్రియను పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా రైల్వేలో బీజీ లైన్లు, ఆర్‌వోబీలు, డబ్లింగ్ పనులు తదితరాలకు సంబంధించి భూసేకరణకు ఇప్పటివరకు వచ్చిన అభ్యర్థనలు, రావాల్సిన వాటిపైనా సమావేశంలో చర్చించారు. అభ్యర్థనలను అనుసరించి సేకరణ ప్రక్రియను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్‌డీవోలు బీహెచ్ భవానీ శంకర్, ఎ.రవీంద్రరావు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్, ఎన్‌హెచ్‌ఏఐ, రైల్వే అధికారులు, సంబంధిత తహసీల్దార్లు తదితరులు హాజరయ్యారు. (డీఐపీఆర్‌వో, ఐ అండ్ పీఆర్, ఎన్‌టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

# ఈ నెల 23న గ్రామ సభలను విజయవంతం చేయాలి.

-ప్రత్యేక అధికారులు సమన్వయంతో పనిచేయాలి

-గ్రామ అభివృద్ధి ప్రణాళిక (వీడీపీ) మ్యాపులను ప్రదర్శించండి

-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,ఆగస్టు 22 జనం రిపోర్టర్ : రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 23న అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గ్రామసభలను విజయవంతం చేసేందుకు గ్రామ, మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు సమన్వయంతో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అధికారులను ఆదేశించారు. గ్రామసభల నిర్వహణపై కలెక్టర్ సృజన గురువారం ఉదయం క్యాంపు కార్యాలయం నుంచి పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, డ్వామా, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ గ్రామాలను సుస్థిర అభివృద్ధి దిశగా నడిపించే దిశగా ప్రభుత్వం నిర్వహించే గ్రామసభలపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, భాగస్వాములయ్యేలా ప్రోత్సహించాలన్నారు. ప్రజాప్రతినిధులు హాజరుకానున్న నేపథ్యంలో అందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మంచినీటి కుళాయిలు, మరుగుదొడ్లు, మంచినీటి సరఫరా వ్యవస్థ, డ్రెయినేజీ వ్యవస్థ, అంతర్గత రహదారులు, ఇతర గ్రామాలకు, పట్టణాలకు అనుసంధాన రహదారులు, వ్యర్థాల నిర్వహణ తదితరాలపై చర్చించాలన్నారు. గ్రామ అభివృద్ధి ప్రణాళిక (వీడీపీ)కు సంబంధించి రూపొందించిన రేఖా చిత్రాలను ప్రదర్శించాలని.. గ్రామసభల్లో అర్థవంతమైన చర్చ జరిగేలా కృషిచేయాలన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టేందుకు గుర్తించిన పనులపై చర్చించి, ఆమోదం తీసుకునేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి సమగ్ర ప్రణాళికల రూపకల్పనకు ఈ గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సృజన సూచించారు. టెలీ కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డ్వామా పీడీ జె.సునీత, డీపీవో ఎన్‌వీ శివప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. (డీఐపీఆర్‌వో, ఐ అండ్ పీఆర్, ఎన్‌టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

## ఘనంగా మాజీ జెడ్పీటిసి డాక్టర్ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలు...



వాంకిడి ఆగస్టు 22 జనం రిపోర్టర్ : వాంకిడి మండల మాజీ జెడ్పిటిసి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు డాక్టర్ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలను గురువారం రోజు ఘనంగా నిర్వహించుకున్నారు, ఈ సందర్భంగా బి ఎస్ ఐ జిల్లా అధ్యక్షులు మొహర్కర్ అశోక్, సీనియర్ సిపిఐ జిల్లా నాయకులు ఒండ్రె గోపీనాథ్, జనం రిపోర్టర్ వీభూతి శివశంకర్, డాక్టర్ అజయ్ కుమార్ ను జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాలువా కప్పి సన్మానించారు, సిపిఐ సీనియర్ నాయకులు ఒండ్రె గోపీనాథ్ మాట్లాడుతూ 45వ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న మాజీ జెడ్పిటిసి అజయ్ కుమార్ ఆయురారోగ్యాలతో, ఉండాలని, వైద్యవృత్తితోపాటు, ప్రజలకు సేవ చేయాలని, ఆయన కోరారు, ఈ జన్మదినం వేడుకలలో బి ఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు ఎంగలి రాకేష్, ఆశుతోష్, ఇంద్రజిత్, ఏక్ నాథ్, రఘు,పాల్గొన్నారు

## 18,52,000 నగదుతో పరారైన లారీ క్లీనర్ ని పట్టుకున్న నందిగామ పోలీసులు.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ఆగస్టు 22 జనం రిపోర్టర్ : నందిగామ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం లో ఏసిపి రవి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మైలవరం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ షేక్ ఖాయిమ్ నందిగామ మండలం సోమవారం గ్రామానికి చెందిన లారీ క్లీనర్ పల్లె పోగు కోటేశ్వరరావు కలిసి ఏపీ 16 టి ఈ 2977 నెంబర్ గల లారీ లో చత్తీస్ గడ్ రాష్ట్రం బిలాస్పూర్ మిర్చి లోడు ఎత్తుకొని దిగుమతి చేసి 300 బస్తాలు అమ్మగా వచ్చిన డబ్బులు తో తిరిగి వస్తుండగా లారీ క్లీనర్ కోటేశ్వరరావు పని ఉందని పాల్వంచలో దిగి పోయాడు. జొన్నలగడ్డ చెక్పోస్ట్ వద్ద లారీ డ్రైవర్ నగదును చూసుకోగా లేకపోయేసరికి లారీ క్లీనర్ పై అనుమానంతో ఫిర్యాదు చేయగా నందిగామ పట్టణానికి ఆటోలో వస్తున్న వీరిని అదుపులోకి తీసుకోవటం జరిగిందని తెలిపారు.నందిగామ సీఐ వై వి వి ఎల్ నాయుడు, ఎస్సై పండు దొర, సిబ్బందిని, అభినందించిన ఏసిపి రవికిరణ్.

## కరుదేవుపాలెం కొండలింగంపర్తి గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ హెల్త్ క్యాంపు 48 మందికి వైద్య చికిత్సలు



రాజవొమ్మంగి, ఆగస్టు 22 జనం రిపోర్టర్ : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కరుదేవుపాలెం,కొండలింగంపర్తి గ్రామాల్లో గురువారం డాక్టర్ యామిని ప్రియా ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ హెల్త్ క్యాంపు నిర్వహించారు ఈ హెల్త్ క్యాంపులో 48 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా యామిని ప్రియా మాట్లాడుతూ వర్షాలు కారణంగా సీజనల్ వ్యాధులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు ఈకార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజు బాబు,హెచ్ వి రమణ, ఎఎన్ఎం సింహాద్రి,104 డిఇఓ శ్రీనివాస్,పైలెట్ కనకరాజు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు

## రాజవొమ్మంగి తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన కె సత్యనారాయణ



రాజవొమ్మంగి,ఆగస్టు 22 జనం రిపోర్టర్ : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం తహశీల్దార్ గా కె.సత్యనారాయణ గురువారం బాధ్యత స్వీకరించారు ఈయన గతంలో దేవీ పట్నం తహశీల్దార్ గా పనిచేసి ఎన్నికల సమయంలో కృష్ణా జిల్లా కు బదిలీ అయినట్లు మీడియాకు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు తొలుత రాజవొమ్మంగి రెవెన్యూ సిబ్బంది ఆయనకి పుష్పగుచ్ఛాలు అందజేసి కార్యాలయంలోకి సగౌరవంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఎ సత్యనారాయణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మైలవరం పూరగుట్టలో మౌలిక వసతుల కల్పనకు కృషి.

-మంత్రి కొలుసు పార్థసారథి.

-మంత్రి కొలుసు పార్థసారథి తో కలసి పూరగుట్ట లే అవుట్ ను పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు.



ఎన్టీఆర్ జిల్లా, మైలవరం,ఆగస్టు 22 జనం రిపోర్టర్ : మైలవరం పూరగుట్టలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ఏపీ గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. మైలవరం శివారు పూరగుట్ట లే అవుట్ ను మంత్రి కొలుసు పార్థసారథి , ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్ తో పాటు కలిసి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ నివాసితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రహదారులు, తదితర మౌలిక సదుపాయాలు లేక అక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే కృష్ణప్రసాదు, మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సంధర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ పూరగుట్ట లే అవుట్ లో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ కింద నిధులు కేటాయించి రహదారి అభివృద్ధి చేస్తామన్నారు. ఇక్కడ రహదారులు అభివృద్ధి చెందితే ఇంకా ఎక్కువమంది లబ్ధిదారులు గృహనిర్మాణాలు పూర్తి చేస్తారన్నారు. ఇళ్ళు కట్టుకునే వారికి ఆన్ లైన్, బిల్లుల చెల్లింపు ప్రక్రియ విధానాలను సరళీకృతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. బేస్ మెంట్ లెవల్ పూర్తి అయిన తరువాత పిల్లర్లపై స్లాబ్ వేసుకుంటే బిల్లు చెల్లించే అంశంపై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. కొందరు లబ్దిదారులు తాపీమేస్త్రీల మాటలు విని, ఇంటి నిర్మాణానికి హెవీ డిజైన్లు వాడుతున్నారని, దీనివల్ల ఖర్చు పెరుగుతుందన్నారు. ఎకానమీ డిజైన్లో ఇళ్ళు కట్టుకునే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలన్నారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ పూరగుట్టలో బోర్లు, రహదారుల అభివృద్ధి, జంగిల్ క్లియరెన్స్, తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తామని అన్నారు. పెండింగ్ బిల్లులను కూడా వెంటనే చెల్లిస్తారని పేర్కొన్నారు. గతంలో ఇల్లు మంజూరు అయి ఉన్నవారు మార్చి లోపు ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. లేకుంటే వారికి మళ్ళీ భవిష్యత్తులో పక్కాగృహాలు మంజూరు కావన్నారు. మైలవరం నియోజకవర్గ పర్యటనకు విచ్చేసి, ఇక్కడి సమస్యలపై స్పందించి మౌలిక వసతుల కల్పనకు చేయుతనందిస్తున్న మంత్రి కొలుసు పార్థసారథి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


## ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు అతని మెగా కుంభకోణంపై విచారణ జరపాలి....

- ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్....




రామగుండం ఆగస్టు 22 జనం రిపోర్టర్ : అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు అధాని మెగా కుంభకోణం పై విచారణ జరపాలి, సెబీ చైర్మన్ అక్రమాలపై జేపీసీ వేయాలి, సెబీ చైర్మన్ రాజీనామా చేయాలి, దోషులకు చట్టపరంగా శిక్షించాలనే డిమాండ్లతో హైదరాబాద్ లోని గన్ పార్క్ నుండి చేపట్టిన భారీ నిరసన ర్యాలీ లో పాల్గొని, అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో , మంత్రులతో, ఎమ్మెల్యేలతో, ప్రజాప్రతినిధులతో కలిసి ఈ.డి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్.

## రేచర్ల గ్రామంలో జనసేనలోకి భారీ చేరిక




చింతలపూడి ఆగస్టు 22 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా చింతలపూడి మండలం రేచర్ల గ్రామంలో జనసేన నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం తెలుగు చలనచిత్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి చింతలపూడి రేచర్ల జనసేన నాయకుల ఆధ్వర్యంలో రేచర్ల గ్రామంలోని దాదాపు 100 మందికి పైగా జనసేన పార్టీలోకి చేరడం జరిగింది మీరందరికి జనసేన నాయకులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందిజిల్లా ప్రోగ్రాం కమిటీ నెంబర్ నరపం ఏసుబాబు, బిజెపి మండల ప్రెసిడెంట్ తాడిపర్తి శ్రీను, మండల సంయుక్త కార్యదర్శి శీలం రాజా, జనసేన సీనియర్ నాయకులు ఎం రాఘవేంద్రరావు, మండల కార్యదర్శి పూరేటి సునీత మండల కార్యదర్శి ఎర్రంశెట్టి రమేష్, రేచర్ల గ్రామ నాయకులు ఊటుకూరి వెంకన్న, సీనియర్ నాయకులు చిన్నంశెట్టి శ్రీరామమూర్తి, మండల కార్యదర్శి పొన్నమనేని సతీష్,గిద్ద ఆంజనేయులు, చిక్కాల శ్రీనివాసరావు, ఊటుకూరి వెంకటేశ్వరరావు, ప్రతి రాంబాబు, కంచర్ల రామకృష్ణ, గ్రం శెట్టి మోహన్ రావు, అంకుశ్వరావు, అప్పారావు, చోకల వెంకట రంగారావు, చలికాని చంద్రశేఖర రావు. జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ ఎన్నికలకు కసరత్తు షూరు..!!

-ఓటరు జాబితా తయారీకి షెడ్యూల్ ఖరారు..!!

-ఈనెల 29న అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం..!!



వికారాబాద్ ఆగస్టు 22 జనం రిపోర్టర్ : వచ్చేనెల 6న వార్డుల వారీగా ఓటర్ జాబితను ప్రచురించినున్న రాష్ట్ర ఎన్నికల సంఘం.. 7 నుంచి 13వరకు అభ్యంతరాలు స్వీకరణ.. 9, 10న రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం.. 21న తుది ఓటర్ల జాబితా విడుదల.. అక్టోబర్ లో ఎన్నికలకు షెడ్యూల్.. నోటిఫికేషన్.. నవంబర్ రెండవ వారం నుంచి పోలింగ్..

## దివ్యాంగుల పట్ల నిర్లక్ష్యం వద్దు...

ఎన్.వి. హెచ్. ఎస్.ఏస్. రాష్ట్ర అధ్యక్షులు.. షేక్. కాలేషా



పొదిలి ఆగస్టు 22 జనం రిపోర్టర్ : ప్రకాశం జిల్లా బాపట్ల జిల్లాల దివ్యంగుల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ జి. అర్చన గారిని కలిసి జాతీయ వికలాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ(ఎన్. హెచ్. ఎఫ్. డి. సి) ద్వారా రుణాల దరఖాస్తులను 2024 - 2025 సంవత్సరాలకు దరఖాస్తులు స్వీకరించాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా గారు..

### వివరాలలోకి వెళితే...

బాపట్ల జిల్లాలో అర్హులైన దివ్యాంగులకు జాతీయ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ (ఎన్. హెచ్. ఎఫ్. డి. సి) ద్వారా పొందే రుణాలకు అర్హులైన దివ్యాంగుల నుండి దరఖాస్తులు స్వీకరించమని ఏ.పీ. దివ్యాంగుల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వారు గత రెండు నెలల క్రితమే తమరికి లిఖితపూర్వక ఆదేశాలు ఇచ్చి ఉన్నా నేటికీ తమరు నిర్లక్ష్య పూరితంగా అమలుపరచకపోవటంతో మరల తమ దృష్టికి పై విషయాలను తీసుకువస్తున్నాము. ఎప్పటికప్పుడు దివ్యాంగుల పట్ల ప్రేమపూర్వకంగా వ్యవహరించాల్సిన తమరు దివ్యాంగుల పట్ల లెక్కలేని తనంగా మరియు వారి పట్ల నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించటం శోచనీయం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులకు ఆర్థికంగా ఉపాధి కల్పించడానికి జాతీయ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ ద్వారా రుణాలను అర్హులైన దివ్యాంగులకు అందజేయమని తమరికి ఆదేశాలు ఇచ్చిన తమరు ఎప్పటికప్పుడు నిద్రవస్తలో ఉండి పరిపాలన సాగించటం వలన అర్హులైన దివ్యాంగులు తీవ్రంగా అన్యాయం అయిపోతున్నారు. కనుక ఇప్పటికైనా తమరు పై విషయాలన్నింటినీ సమగ్రంగా పరిశీలించి జాతీయ ఆర్థిక అభివృద్ధి సంస్థ ద్వారా (2024-2025) రుణాల దరఖాస్తులను వెంటనే స్వీకరించే విధంగా చర్యలు తీసుకోవలని కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజు, మహేష్ తదితరులు కలిసిన వారిలో ఉన్నరు.

## బిజెపి ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శిగా మారం రాము యాదవ్



హసన్ పర్తి మండలం ఆగస్టు 22 జనం రిపోర్టర్ : హనుమకొండ జిల్లా. భారతీయ జనతా పార్టీ హనుమకొండ జిల్లా సంస్థాగత నియామకల్లో భాగంగా హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆదేశాల మేరకు ఓబీసీ మోర్చా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణ చారి బుధవారం హనుమకొండ జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన మారం రాము యాదవ్ ను ఓ బి సి మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమించారు.ఈ సందర్భంగా ఆయనకి నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం మారం రాము యాదవ్ మాట్లాడుతూ.తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ , ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణ చారి,44వ డివిజన్ కార్పొరేటర్ జలగం అనిత రంజిత్ ,44వ డివిజన్ అధ్యక్షుడు దామెరుపుల రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## "మన పంతం డయేరియా అంతం "

జల్ జీవన్ మిషన్ -




రేపల్లె ఆగస్టు 22 జనం రిపోర్టర్ : డి పి ఎం యు గుంటూరు వారి ఆధ్వర్యంలో పేటేరు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ సిహెచ్ బాబూజీ అధ్యక్షత దున డయేరియా పై అవగాహన మరియు ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ పి తేజ్ సంగీత్ మాట్లాడుతూ నీరూ వృధా చెయ్య రాదు మరియు సంరక్షించే బాధ్యత అందరిది అని అన్నారు. ప్రతిరోజు గోరువెచ్చని నీటిని తాగడం ద్వారా జీర్ణ క్రియ బాగా పనిచేస్తుందని తెలియజేశారు. సురక్షితమైన త్రాగునీరు , పౌష్టిక ఆహారం , పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా డయేరియా వంటి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడొచ్చన్నారు.



సిహెచ్ఓలు సుజీవని రాణి మరియు లావణ్య ఈ అతిసారా వ్యాధి వచ్చినప్పుడు ఓఆర్ఎస్ ద్రావణమును తీసుకోవాలని మరియు డాక్టర్ను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని తెలియజేశారు. ఏఎన్ఎం సిరోమణి మరియూ మండల కోఆర్డినేటర్ నాగలక్ష్మి వ్యక్తిగత మరియు పరిసరల శుభ్రత పై అవ్గాహ కలిపించారు. అంగన్వాడీ టీచర్ మరియు ఆశా కార్యకర్త విద్యార్థులకు ఏడు విధాలైన హ్యాండ్ వాష్ మార్గాలను ప్రాక్టికల్గా చేసి చూపించారు మరియు విద్యార్థులతో చేయించారు. ఈ కార్యక్రమములో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తేజస్విని మరియు కృష్ణ వేణి నీటి పరీక్షలు గురించి విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయులు సి.హెచ్ బాబూజి మాట్లాడుతూ డయేరియా లాంటి సీజనల్ వ్యాధులు రాకుండా విద్యార్థులను ఎప్పటికప్పుడు చైతన్యం చేస్తున్నామని తెలియజేశారు. అలాగే మానసిక వికాసానికి శారీరక వ్యయమాలు కూడా అవసరమని. యోగా , ధ్యానం కూడా చెయ్యాలి అని అన్నారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ర్యాలీలో విద్యార్థులు కాచి చల్లార్చిన నీరు తాగాలని, డయేరియాని అంతం చేయడమే మా పంతం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మండల సమన్వయకర్త, ఆశ లు , అంగన్వాడి టీచర్లు, వైద్య ఆరోగ్య మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాలుగొన్నారు...

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం




పొదిలి ఆగస్టు 22 జనం రిపోర్టర్ : దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వారు పొదిలి వెంకటేశ్వర థియేటర్ వివేకానంద కాలేజ్ ప్రక్కన ఉన్న ప్రధాన కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో అనేక అంశాలను చర్చించారు ఇందులో ప్రధాన అంశం సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించ దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఫౌండర్ బత్తిని వెంకట నరసింహారావు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం మన ఫౌండేషన్ గత రెండు సంవత్సరాల నుండి అనేక కార్యక్రమాలు చేస్తుంది కానీ కొందరికి మాత్రమే మన ఫౌండేషన్ పరిచయం కనుక ఈ సభ్యత్వ ఉచిత నమోదు ద్వారా మన ఫౌండేషన్ కార్యక్రమాలు నలుగురికి తెలుస్తుంది అది ఎలాగంటే ఇప్పుడు మన ఫౌండేషన్ లో కొందరు సభ్యులు ఉన్నారు డోనర్స్ ఉన్నారు మనం చేసే కార్యక్రమాలు వీళ్ళ ద్వారానే జరుగుతూ ఉంది జరుపబడుతూ ఉంది ఇప్పుడు మన సభ్యులు వాళ్లకు తెలిసిన మరొకరిని ఈ సంఘంలో సభ్యత్వ నమోదు ఇప్పించినట్లయితే వారు మన కార్యక్రమంలో పాల్గొన్నారు ఎప్పుడు మనతోనే ఉండటమే కాకుండా మరొకరిని చేర్పిస్తారు తద్వారా మనం చేసే సేవ నలుగురికి తెలుస్తుంది. సమాజ సేవ చేద్దాము అనుకున్న వాళ్ళకి ఒక దారి కనబడుతుంది అంతేకాకుండా అభాగ్యులకు మన సంఘం ద్వారా ఇప్పటికే బట్టలు సరుకులు మరియు భోజనం పంపిణీ చేస్తున్నాం కదా అడ్ డొనేషన్ సంబంధించి నిజమైన అర్హులను కూడా మన సభ్యులే సూచిస్తారు దీని ద్వారా నిజమైన అర్హులు దాతలు ఇచ్చే వస్తువులను చీరలను అందుకుంటారు ఈ ఒక్క విషయం మీదే సభ్యత్వ నమోదు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సభ్యత్వ నమోదు ముసుగులో ఎటువంటి రుసుము వసూలు చేయడం లేదు కానీ సభ్యులుగా ఉన్నవాళ్లు నెలకి ఒక్క కార్యక్రమానికైనా హాజరుకావాలని చెప్పడం జరిగింది సభ్యత్వ నమోదుకు 8500009928 నంబర్ను సంప్రదించాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్రహ్మ రెడ్డి, ఆంజనేయులు, రాధా, శ్రీను, గౌసియా, రంగ లక్ష్మి, దుర్గా లక్ష్మి, నాగ మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన సి ఇఓ విద్యాలత ప్లాంట్ ఫర్ మదర్, నాటుదాం-ఒక చెట్టు అమ్మ పేరు మీద



హసన్ పర్తి మండలం ఆగస్టు 22 జనం రిపోర్టర్ : ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్లాంట్ ఫర్ మదర్, నాటుదాం ఒక చెట్టు- అమ్మ పేరు మీద లో బాగంగా ఈరోజు హసన్ పర్తి మండలంలోని ,పెంబర్తి గ్రామంలో హనుమకొండ జిల్లా,జిల్లా ప్రజా పరిషత్ సిఇఓ విద్యాలత మొక్కలు నాటి నీరు పోసినారు, అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి మనిషి 10 మొక్కలను నాటి పెంచాలని ఎందుకంటే వాతావరణం లో వివిధ రకాలుగా మార్పులు జరుగుతున్నాయి ఉదాహరణకు చెప్పాలంటే కాలమాన ప్రకారం ఋతువులు అనేవి సక్రమంగా జరగట్లేదు మనం చూస్తూనే ఉన్నాంఎండాకాలంలో వర్షాలు, వానాకాలంలో ఎండలు, చలికాలంలో వర్షాలు, కారణం ఒకటే వాతావరణంలో మార్పులు అభివృద్ధి పేరట అడవులను నరికేస్తున్నారు,



కొండలను పిండేస్తున్నారు,వివిధ రకాల పరిశ్రమలు నెలకొల్పుతున్నారు, భూమిపై కార్బన్ డయాక్సైడ్, వేడిమి ఆవిరి రూపంలో పైకి వెళ్లి ఓజోన్ పోరా ఈ వేడిమి తట్టుకోలేక దెబ్బ తినే పరిస్థితుల్లో ఉన్నది దాని కారణమే మనకు ఈ పరిస్థితి ఇక దీనికి ప్రధాన కారణమైన ప్లాస్టిక్ వాడకం మానవుడు నిత్యం ప్లాస్టిక్ నే వాడుతున్నాడు ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎందరో స్వచ్ఛంద సంస్థలు చెప్పిన,శాస్త్రజ్ఞులు మొత్తుకున్నా మానవులమైన మనం మార్పు అనేది చెందలేకపోతున్నాం మనం మన పిల్లలకుడబ్బులు సంపాదించడం ముఖ్యం కాదు, ఆస్తులు కూడా పెట్టడం అంతకన్నా కాదు, రాబోయే తరాలకు మంచి గాలి,మంచి నీరు, మంచి వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పెంచాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జె. ప్రవీణ్ కుమార్, ఎంపిఓ కె. కరుణాకర్ రెడ్డి, మండల ఏపిఓ విజయలక్ష్మి,పంచాయతీ కార్యదర్శి పి. హేమలత,శివప్రసాద్ టీ ఎ, వల్లాల నరేష్,ఎఫ్ ఏ, చాతల్ల సదానందం కారోబార్,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాలుగొన్నారు.

## గాలి శ్రీనివాస్ కు "డాక్టరేట్"

శాతవాహన యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగ పరిశోధకుడు శ్రీనివాస్



కరీంనగర్ ఆగస్టు 22 జనం రిపోర్టర్ : కరీంనగర్ జిల్లా ఎలగందుల గ్రామానికి చెందిన గాలి శ్రీనివాస్ ను డాక్టరేట్ వరించింది.శాతవాహన యూనివర్సిటీ లోని రసాయన శాస్త్ర విభాగ పరిశోధకుడు గాలి శ్రీనివాస్ కు విశ్వ విద్యాలయ ఇన్చార్జి,పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య శ్రీ రంగ ప్రసాద్ డాక్టరేట్ ప్రకటించారు.డాక్టర్ గాలి శ్రీనివాస్ "సింథసిస్, మాలిక్యులర్ డాకింగ్ స్టడీస్ అండ్ బయోలాజికల్ ఎవాల్యూషన్ ఆఫ్ సమ్ నావెల్ బెంజిమిడజోల్ బేస్డ్ హైబ్రీడ్స్ అండ్ తయజోలిడినోన్ లింక్డ్ డెరివేటివ్స్" అనే అంశం పైన రసాయన శాస్త్ర విభాగ ఆచార్యులు డాక్టర్ వి.నమ్రత పర్యవేక్షణ లో పూర్తి చేశారు.డాక్టర్ గాలి శ్రీనివాస్ ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ కళాశాల లో రసాయన శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేసి ఈ మధ్య జరిగిన బదిలీల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్దిపేట కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు, పలువురు విద్యావేత్తలు,గ్రామస్తులు శ్రీనివాస్ ను అభినందించారు.

## త్రాగునీటి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల.



పొన్నూరు **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** కాకుమాను మండలం బోడిపాలెం గ్రామానికి జలజీవన్ మిషన్ ద్వారా త్రాగు నీటికొరకు పూండ్ల గ్రామం లోని మంచినీటి కాలువ వద్ద గురువారం పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పైపులైను నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బోడిపాలెం గ్రామ ప్రజల దాహార్తి తెచ్చేందుకు పూండ్ల కాలువ వద్ద పైపులైను నిర్మాణం చేయటం అభివృద్ధి పనులలో భాగమేనని ఆయన పేర్కొన్నారు. ప్రజల కోరిక మేరకు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిన కాంగ్రెస్

### మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



అమరచింత వనపర్తి జిల్లా **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం మక్తల్ జాతీయ రహదారిపై భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రుణాల మాఫీ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని అన్నారు. ఆంక్షలు లేకుండా రైతుల రుణాలని మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని చిట్టెం రామ్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేసిన ఘనత తమకే దక్కిందని ఆయన అన్నారు. రేషన్ కార్డు ఆధార్ కార్డు లో ఉన్న సాకులను చూపి 40 శాతం మాత్రమే రుణమాఫీ చేసిందని ఆరోపించారు రాష్ట్రంలో ఇప్పటికీ ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. మక్తల్ నియోజకవర్గం నుండి వివిధ మండలాలు గ్రామాల నుండి ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

## మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం.



పొన్నూరు **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా గురువారం గుంటూరు పట్టణంలో రాష్ట్ర చిరంజీవి యువత నాయకుడు తన్నీరు కిషోర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పలువు రు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం తన్నీరు కిషోర్ మాట్లాడుతూ చిరంజీవి ఆశయ సాధనలో భాగంగా సేవా కార్యక్రమాలతో పాటు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. రక్తదానం చేసిన వారిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో నామా శశికాంత్, జనసేన పార్టీ నాయకులు, మెగా ఫ్యామిలీ అభిమానులు పాల్గొన్నారు.

## పొన్నూరు మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్ బదిలీ



పొన్నూరు **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ ఆదేశాల మేరకు గురువారం మున్సిపల్ కమిషనర్లు బదిలీల్లో భాగంగా పొన్నూరు మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్ బదిలీ అయ్యారు. తదుపరు ఆదేశాల వచ్చేవరకు కమిషనర్ నయుం అహ్మద్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ హెడ్ క్వార్టర్ లో రిపోర్ట్ చేయాలని స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అనిల్ సింగాల్ ఆదేశాలు జారీ చేశారు.

## నేడు మండలంలో గ్రామసభలు: ఎంపీడీవో శ్రీనివాసరావు



పొన్నూరు **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా,పొన్నూరు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పై నేడు శుక్రవారం పొన్నూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మండల ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ సభలలో 2024 -25 సం. లో కొత్త పనుల గుర్తింపు, కూలీల హక్కులు ఉపాధి హామీపై అవగాహన తదితర అంశాలపై గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామస్థాయి అధికారులు అందరూ పాల్గొనాలని కోరారు.

## ఆదాని స్కామ్ నిజం బయట పెట్టండి

### ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హసన్ పర్తి మండలం **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ఆదేశాల మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో అసెంబ్లీ వద్ద ఉన్న గన్ పార్క్ అమరవీరుల స్తూపం నుంచి ఈ.డి. కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించే ర్యాలీకి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పిలుపు మేరకు వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి సుమారు 100 మంది ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.అనంతరం వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర నాయకత్వంతో కలిసి అమరవీరుల స్థూపం నుంచి నిరసన వ్యక్తం ఈ.డి కార్యాలయం వరకు భారీ ర్యాలీగా గుజరాత్ కు చెందిన నరేంద్ర మోదీ - అమీషా,అదానీ అంబానీ,దేశం పాలిట దుష్ట చతుష్టయంగా తయారయ్యారు. మోదీ అండతోనే సెబీ కుంభకోణం పై ఛైర్మన్ మాధుబి బచ్ రాజీనామా చేయలేదు.స్కాం పై కేంద్రం జేపీసీ వేయలేదు. దీనిపై రాహుల్ గాంధీ పోరాటానికి కోట్లాది మంది కార్యకర్తలం అండగా ఉంటాం దేశ ఆస్తులను కాపాడే బాధ్యత తీసుకుంటాం. సెబీ స్కాం పై బీఆర్ఎస్ ఎందుకు స్పందించడం లేదు. బీఆర్ఎస్ బీజేపీలో విలీనమైనా మలినమైనా మాకు అభ్యంతరం లేదు. బీ స్కాం పై బీఆర్ఎస్ వైఖరి ఏమిటో చెప్పాలి. అంటూ ఈడి ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ ధర్నాలో వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, హసన్ పర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు కొంక హరిబాబు, చిర్ర నరేష్ గౌడ్, 55వ డివిజన్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, రాజు యాదవ్, భూక్యా విజయ్ కుమార్ డివిజన్లో పరిధిలోని నాయకులు, కార్యకర్తలు పలువురు నాయకులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు ఎమ్మెల్యే నాయకులకు, కార్యకర్తలకు, అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు


# షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి

-మాయమాటలతో అన్నదాతలకు కుచ్చుటోపి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

-తెలంగాణ దేవుళ్లపై ఓట్లు వేసి అభాసుల పాలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి

-బ్యాంకుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న రైతన్నలను ఆదుకోవాలి

-నిజామాబాద్ అర్బన్ మాజీ శాసనసభ్యులు గౌ.శ్రీ గణేష్ బిగాల గారు



నిజామాబాద్ **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాజీ శాసనసభ్యులు గణేష్ బిగా డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌ. శ్రీ కేటీఆర్ ఆదేశాల మేరకు ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు గణేష్ బిగాల హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో మాయ చేసి అన్నదాతల ఆగ్రహాన్ని తెల్లార్చడానికి మంత్రులు చేస్తున్న ప్రయత్నాలు విఫలమయ్యాయి రైతులకు రుణమాఫీ చేయకుండా సాంకేతిక కారణాలవల్ల రుణమాఫీ జరగలేదంటూ బ్యాంకుల మీదికి తోసేస్తున్నారు డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తొలి సంతకం రుణమాఫీ మీద చేస్తానని చెప్పి మాట మార్చిన సీఎం రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల కోసం ఓట్లు దండుకోవడానికి తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆలయాల మీద ఓట్లు వేసి ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తానని చెప్పడం జరిగింది తీరా గెలిచిన తర్వాత షరతులతో రుణమాఫీ చేసి రైతుల మనోభావాలతో ఆదుకుంటున్నారు డిసెంబర్లో చెప్పింది రూ. 49 వేల కోట్లు, జనవరి వచ్చేసరికి రూ. 40 వేల కోట్లు, జూలై నాటికి రూ. 31 వేల కోట్లు, చివరికి బడ్జెట్లో ఇచ్చింది రూ. 26 వేల కోట్లు చివరకు చెప్పింది రూ . 17 వేల కోట్లు తీరా రుణమాఫీ అయింది 7500 కోట్లు అని అన్నారు . 41.78 లక్షల మంది రైతులు ఉంటే 22 లక్షల మందికి రుణమాఫీ అయింది. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ. రెండు లక్షల రుణమాఫీ చేసి అంతే రైతు ద్రోహి ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని తెలిపారు దేవుళ్లను కూడా వదలకుండా ఓట్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు 6 గ్యారంటీలు అట్టకెక్కిపోయాక, రైతు రుణమాఫీ తుంగలో తొక్కి రైతులకు అన్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పా శరతులు లేకుండా రుణమాఫీ చేయాలి లేకుంటే మరో ఉద్యమం తప్పదు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్రం నాయకులు రామ్ కిషన్ రావు గారు, నగర అధ్యక్ష కార్యదర్శులు సిర్ప రాజు, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, రవిచందర్, మాజీ నూడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,ఎనగందుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిన కాంగ్రెస్



నిజామాబాద్ **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మాజి జడ్పీ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రుణాల మాఫీ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని అన్నారు. ఆంక్షలు లేకుండా రైతుల రుణాలని మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని చిట్టెం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేసిన ఘనత తమకే దక్కిందని ఆయన అన్నారు. రేషన్ కార్డు ఆధార్ కార్డు లో ఉన్న సాకులను చూపి 40 శాతం మాత్రమే రుణమాఫీ చేసిందని ఆరోపించారు రాష్ట్రంలో ఇప్పటికీ ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గం నుండి వివిధ మండలాలు గ్రామాల నుండి ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

## గ్రామ సభలో పాల్గొని గ్రామ అభ్యున్నతికి తోడ్పడండి: ఎంపీడీవో శర్మ



వేటపాలెం, **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** వేటపాలెం మండలం పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 23న జరిగే గ్రామసభలను ప్రజలు విరివిగా పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని వేటపాలెం ఎంపీడీవో ఎంవిఎస్ శర్మ తెలిపారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయం నుండి పత్రిక ప్రకటన వెలువడింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో చేయవలసిన పనులు చేయబడిన పనులు గుర్తించబడిన పనులకు సంబంధించి వివిధ పంచాయతీల్లో కేటాయించబడిన షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో జరిగే ఈ గ్రామ సభలకు పంచాయతీ కార్యదర్శులు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది నిర్వహిస్తారన్నారు. ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, జాబ్ కార్డ్ లబ్ధిదారులు పాల్గొని గ్రామంలో చేపట్టవలసిన పనులను ప్రతిపాదించి గ్రామ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు.

## ఒక ఏఎస్ఐ నలుగురు కానిస్టేబుల్ ల ను సస్పెండ్ చేసిన విజయవాడ పోలీస్ కమిషనర్.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** నందిగామ పోలీస్ స్టేషన్ క్రైం. నెం.313/2024 యూ/ఎస్ 303(2) బి. ఎన్.ఎస్ కేసులో ముద్దాయి పల్లెపోగు కోటేశ్వర రావు ని ఈరోజు అనగా ది:22.08.2024 న ఉదయం అదుపులోకి తీసుకోవడం జరిగినది, ముద్దాయి ఇచ్చిన తదుపరి స్టేట్ మెంట్ పై, పై కేసులో 6 లక్షల నగదు ను అయిదుగురు ఏ.ఆర్ (ఏ.ఎస్సై బి.రుద్రరాజు, కానిస్టేబుల్ యం.అరుణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ కె.నాగబాబు) మరియు సివిల్ పోలీస్ (కానిస్టేబుళ్లు శివ, సృజన్) సిబ్బంది దుర్వినియోగం చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో తెలియడమైనది, కేసు దర్యాప్తు లో భాగంగా అయిదుగురు సిబ్బందిని కూడా కేసులో ముద్దాయిలుగా చేర్చడం జరిగింది, విజయవాడ సి.పి , అయిదుగురు సిబ్బందిని విధుల నుండి సస్పెండ్ చేశారు.నందిగామ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న శివ, సృజన్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల.



పొన్నూరు **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** పొన్నూరు పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ వద్ద గురువారం మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా అఖిలభారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేయటం హర్షణీయమని రక్తదానం వలన ఎందరో ప్రాణాలు కాపాడవచ్చు అని పేర్కొన్నారు. రక్తదానం చేసిన వారిని ఆయన అభినందించారు.

## నిరుపేద గిరిజన విద్యార్థినికి మనసున్న మారాజు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్ ఆర్థిక చేయూత..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** వికారాబాద్ పట్టణంలోమున్సిపల్ లోని వార్డు నెంబర్ 10 అనంతగిరిపల్లి ( లక్ష్మీ నగర్ తండా )కు చెందిన .పల్లవి నాయక్ కి ఇటీవల హైదరాబాద్ లోని శ్రీ నిధి ఇంజనీరింగ్ కాలేజ్లో సీటు రావడం జరిగింది.. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న వారి కుటుంబం చదివించలేని స్థితిలో ఉన్నందున ఈ విషయన్ని కాంగ్రెస్ నాయకులు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం. ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే సహృదయంతో స్పందించి అమ్మాయి చదువు నిమిత్తం 50,000(యాభై వేల రూపాయలను ) వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి చేతులమీదుగా వారికీ అందించడం జరిగింది.. ఈ సందర్భంగా పల్లవి కుటుంబసభ్యులు గడ్డం. ప్రసాద్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు... ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రెడ్యానాయక్, సామ ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, రాజు, భాగయ్య, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్జీ 1 జిఎం లలిత కుమార్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన మద్దెల శ్రీనివాస్....



రామగుండం **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :**గురువారం అర్జీ 1 జిఎం లలిత్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన "తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘము అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్" అర్జీ 2 ప్రెసిడెంట్ కమటం సందీప్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై జిఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, ప్రధమంగా సింగరేణిలో పని చేస్తున్నా కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగభద్రత, ఆదివారం కూడా పని చేస్తున్నా కాంట్రాక్టు కార్మికులకు డబల్ మాస్టర్ సౌకర్యం, కార్మికుల కుటుంబాలకు వైద్య సౌకర్యం, సింగరేణి లాభాలబాటలో ప్రయాణిస్తున్న తరుణంలో కాంట్రాక్టు కార్మికుని శ్రమ కుడా ఉన్నందున కాంట్రాక్టు కార్మికునికి లాభాల వాటా ఇవ్వాలని, అలాగే కాంట్రాక్టర్ల ద్వారా కార్మికులకు పెమెంట్ స్లిప్స్ పని విధానం బట్టి డస్ట్ అలావెన్స్ , బెల్ట్ సెక్షన్ లో పని చేస్తున్న కార్మికులకు స్కిల్డ్ వేతనాలు అమలు చేయాలనీ ,సింగరేణి లో పర్మినెంట్ కార్మికులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న ప్రతి కార్మికునికి సమానమైన డ్రెస్ కోడ్ అమలు చేయాలి, సెక్యూరిటీ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు హై స్కిల్డ్ వేతనాలతో పాటు కాకి యూనిఫామ్ అందించాలి, అలాగే హాస్పిటల్ లో పని చేస్తున్న కాంట్రాక్టు స్టాఫ్ నర్స్, ఆయాలు, స్వీపర్స్, ల్యాబ్ టెక్నిషన్స్ తోపాటు సివిల్ కార్మికులకు కూడా రెస్ట్ సౌకర్యం కల్పించాలి అని తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘము అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ జిఎం ని కోరారు.అందుకు జిఎం సానుకూలంగా స్పందించడం జరిగింది.

## టిప్పర్ల ఓవర్ లోడుతో..!! అడుగడుగున గుంతలు..!!!

-క్రషర్ల వాహనదారులే కారణం...?

-కాంగ్రెస్ పార్టీ నాయకులురాజు గౌడ్



జిన్నారం **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** ఓవర్ లోడుతో అడుగడుగున గుంతలు పడి వర్షపు నీటితో నిలువవుతు గుంతలు ఎక్కడో దారి ఎక్కడో తెలియని పరిస్థితి సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల్ మాదారం, జిన్నారం మండల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, సుల్తాన్ పూర్ మెడికల్ డివైస్ పార్క్ కు సుమారు 1000 మందికి పైగా ఉపాధి కోసం మహిళలు నడుచుకుంటూ, ఆటోలలో వెళ్తారు. ఈ దారి ప్రతి వర్షాకాలం గుంతలుగా ఏర్పడి తీవ్ర ఇబ్బంది ఉండేది. ఈ సంవత్సరం ఇబ్బంది కలవకూడదని జిన్నారం మండల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజు గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకొని సొంత నిధులు ఖర్చుపెట్టి రోడ్డు మరమ్మత్తులు చేయగా క్రషర్ల వాహనదారులు మాత్రం ఎన్నిసార్లు మొరపెట్టుకున్న విన్నపాపాన పోలేదు. రోడ్డు నాశనం చేస్తున్నారని ఆ దారిలో ప్రయాణించే వాళ్ళు చెబుతున్నారు. ఉపాధి కోసం నడుచుకుంటూ వెళ్లే మహిళలు, ద్విచక్రం పైన వెళ్లే వాహనదారులు డ్యూటీ కి వెళ్లాలంటే ఇబ్బంది అవుతుంది అని వాపోతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మెడికల్ డివైస్ పార్క్ కు మా గ్రామం, జిన్నారం మండల్ చుట్టుపక్కల గ్రామాలు నుండి కూడా 1000 లాది మంది ప్రజలు ఉపాధి కోసం, మధ్యతరగతి కుటుంబాలు వస్తున్నారన్నారు. వారి కోసం అని మేము మా నాయకులు మంతా కలిసి ఈ రోడ్డుని మరమ్మత్తులు చేశాము కానీ ఈ క్రషర్ల వాహనదారులు మాత్రం ఎన్నిసార్లు చెప్పినా ఇదే దారిగా వెళుతున్నారన్నారు. ఇంతకుముందు గండిగుడం వైపు వెళ్లేవారున్నారు. ఈ క్రషర్ల యాజమాన్యం దారి వెంట ప్రయాణిస్తూ గంపడు మట్టి పోసిన పాపాన పోలేదు కానీ మేము మా ప్రజల కోసం , డ్యూటీకి వెళ్ళు వారికోసం మరమ్మత్తులు చేసిన రోడ్డును గుంతల మయంగా మళ్లీ పాత రోడ్డుల చేస్తున్నారన్నారు. ఈరోజు అదే విషయాన్ని తెలియజేసి ఆ వాహనదారులను పాతదారి వెంట వెళ్ళమని చెప్పామన్నారు. ఈ కార్యక్రమంలో వాడు సభ్యులు ఠాగూర్ రాజేందర్ సింగ్, కుమ్మరి కుమార్, నరసింహ, రాజు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అదానీ కుంభకోణం పై కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఈడి ఆఫీస్ ఎదుట ధర్నా..

-టీపీసీసీ, సీఎం రేవంత్ ఆధ్వర్యంలో

గన్ పార్క్ నుంచి ఈడీ ఆఫీస్ వరకు ప్రదర్శన..

-హాజరైన నీలం మధు ముదిరాజ్..



పటాన్ చేరు **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు అధాని కుంభకోణం పై హైదరాబాద్ ఈడి ఆఫీస్ ఎదుట మహా ధర్నా నిర్వహించారు. సెబీ చైర్మన్ అదాని తో రాజీపడి ఆయన కంపెనీల షేర్ వాల్యూ పెంచడానికి అక్రమ మార్గంలో ప్రయత్నించారని హిండెన్ బర్గ్ నివేదిక వెల్లడించడం దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ కుంభకోణం పై సమగ్ర విచారణకు డిమాండ్ చేస్తూ జాయింట్ పార్లమెంటరీ కమిటీ కోరడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఈ స్కామ్ ని కప్పి పుచ్చడానికి ప్రయత్నం చేయడాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఈడీ కార్యాలయాల ముందు నిరసనకు కాంగ్రెస్ పార్టీ పిలుపిచ్చింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్యేలు,కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గన్ పార్క్ అమరవీరుల స్థూపం నుంచీ ఈడీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.




ఈ నిరసన ర్యాలీలో మెదక్ పార్లమెంటు కంటేస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పాల్గొని బిజెపి ప్రభుత్వ వైఖరిని ప్రజలు గమనించాలని కోరారు.

## నేడు సమస్యలు పరిష్కార వేదికగా గ్రామసభలు

### పలు పంచాయతీల్లో జరిగే గ్రామసభలో పాల్గొననున్న ఎమ్మెల్యే శిరీషా దేవి మఠం విజయభాస్కర్



రాజవొమ్మంగి,**ఆగస్టు 22 జనం రిపోర్టర్ :**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంచాయతీల్లో సర్పంచ్లు,ఉన్నతాధికారులు,కార్యదర్శులు, తదితరులు ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభలు జరగనున్నాయి ఈ నేపథ్యంలో అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలోని నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ లు పలు పంచాయతీల్లో జరిగే గ్రామ సభలలో వారు పాల్గొననున్నారు వాటి వివరాలు ఇలా ఉన్నాయి శుక్రవారం ఉదయం 10.30 గంటలకు రంపచోడవరం మండలం ఫోక్స్ పేట పంచాయతీ గ్రామ సభ మరియు గంగవరం మండలంలోని పలు పంచాయతీ గ్రామ సభల్లో పాల్గొని అనంతరం అడ్డతీగల చేరుకునే క్రమంలో మార్గమధ్యంలో ఉన్న పలు పంచాయతీల్లో జరిగే గ్రామసభల్లో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు ఈసందర్భంగా నియోజకవర్గ ప్రజలు,మీడియా మిత్రులు,కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అలాగే తమ పంచాయతీల్లో ఉండే సమస్యలను తెలియజేయాలని కోరారు

## పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక




హసన్ పర్తి మండలం **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** సోమవారం రోజున జరిగిన వర్ధన్నపేట నియోజకవర్గ పాస్టర్స్ కమిటీ ఎన్నిక రెవ.ఆర్ వి రత్నం అధ్యక్షతన, ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ,రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న సమక్షంలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది వర్ధన్నపేట నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు గా రెవ. కె.అశోక్ పాల్, సెక్రటరీ గా రెవ కె.రవిపాల్ ,కోశాధికారి గా టి మార్కు ను ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. ఎన్నికకు సకహరించిన వారందరికీ నూతన కమిటీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని 8 మండలాల పాస్టర్స్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లాభాల వాటా ప్రకటించడంలో జాప్యం చేస్తున్న సింగరేణి యాజమాన్యం....

### లాభాల వాటన్ని వెంటనే ప్రకటించాలని గోదా వారిలోయ బొగ్గు గని కార్మిక సంఘం(ఐఎఫ్టియు) డిమాండ్....



రామగుండం **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :**గురువారం లాభాల వాటా ప్రకటించడంలో జాప్యం చేస్తున్న సింగరేణి యాజమాన్యం లాభాల వాటన్ని వెంటనే ప్రకటించాలని ఈదునూరి రామకృష్ణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ఐఎఫ్టియు ,ఈసంపల్లి రాజేందర్ జీఎల్ బి కే ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు. ఆర్జి -2 జనరల్ మేనేజర్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ. వార్షిక సంవత్సరంలో వచ్చిన లాభాలలో 35శాతం వెంటనే చెల్లించాలని, 190 మాస్టార్లు నింపిన ప్రతి ఒక్క బదిలీ వర్కర్ కార్మికునికి జనరల్ మజ్దూర్ గా ప్రమోషన్ ఇవ్వాలని, ప్రతి ఒక్క కార్మికునికి, కార్మిక కుటుంబాలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సౌకర్యం కల్పించాలని, డిమాండ్ చేస్తూ మేము రాండం ఇవ్వడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో చింతల శేఖర్, సంభోజి రాజేంద్రప్రసాద్ ,కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పేరిట రైతులను అవస్థలు పాలు చేయకండి

### -రుణమాఫీ అమలు కానీ రైతులకు వెంటనే కటాఫ్ తేదీ ప్రకటించాలి
### -రైతు భరోసా ఎప్పుడు ఇస్తారో చెప్పాలి
### -మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్



చొప్పదండి **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** రుణమాఫీ అని ఆశలు పెంచి రైతులను అవస్థలు పాలు చేయడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆరోపించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం చొప్పదండి పట్టణంలోని కరీంనగర్ మంచిర్యాల జాతీయ రహదారిపై ఎన్టీఆర్ చౌరస్తా వద్ద రైతులు నాయకులు అంతా కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో రవి శంకర్ మాట్లాడుతూ....రుణమాఫీ మీద కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని సగం మందికి కూడా రుణమాఫీ చేయలేదని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని దొంగ హామీలతో గద్దెనెక్కిందని రవిశంకర్ మండిపడ్డారు.రుణమాఫీ అమలు కానీ రైతులకు వెంటనే కటాఫ్ తేదీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కానీ రైతులతో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రాథమిక సహకార సంఘాలతో పాటు అనేక బ్యాంకులలో సగం మందికి కూడా రుణమాఫీ కాలేదని రుణమాఫీ అమలు చేశామని చెప్పుకోవడం ఒక భోగసని రవిశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మిగతా రైతులకు కూడా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ఎప్పుడు ఇస్తారో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రుణమాఫీ మొత్తం చేశామని సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నేతలకు రైతుల ఆందోళనలు కనబడటం లేదా అంటూ ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు కళ్లకు గంతలు కట్టుకున్నారా అంటూ ఆరోపించారునలభై శాతం పూర్తి చేయలేదని అంకెల గారడి తోమోసం చేస్తుంది రైతులు ఎక్కడికి వెళ్లాలో తెలియని అయోమయ స్థితిలో ఉన్నారు రైతుల పక్షాల బి ఆర్ ఎస్ పెద్ద ఎత్తున పోరాటానికి దిగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు,ఏనుగు రవీందర్ రెడ్డి, ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, గడ్డం చుక్కారెడ్డి,వినయ్,దండే కృష్ణ, సిపిల్లి గంగయ్య, పెద్దెల్లి అనిల్, మావురపు మహేష్,స్వామి పాల్గొన్నారు.

## పోలీసు వాహనాలను తనిఖీ చేసిన సీపీ..



రామగుండం **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** రామగుండం పోలీస్ కమీషనరెట్ పరిధి మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీసు వాహనాల పనితీరు, వాటి నిర్వహణను రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ కమీషనరెట్ హెడ్ క్వార్టర్స్ లో పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల జోన్ లలోని పోలీస్ స్టేషన్ ల పరిధిలో గల పోలీస్ వాహనాలు నిరంతరంగా వివిధ ప్రజాసేవలకు, ఎలాంటి ఆటంకం కలగకుండా సాఫీగా ప్రజా సేవలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని, క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారులకు కు తెలియజేశారు. వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించలని మంచి కండిషన్లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లకు ఆదేశించినారు. పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సొంత వాహనంలా మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ ఉత్తమ ప్రమాణాలను పాటించుకుంటూ డ్రైవర్లకు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర, ఏ ఆర్ ఏసీపీ సురేంద్ర, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎం టి ఒ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## -విద్యా హక్కుచట్టం అమలులో కేంద్రప్రభుత్వ నిర్లక్ష్యం..!!

### -టీఎస్ యుటిఎఫ్
### -వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం..!!

# అందరికీ విద్యానందని ద్రాక్ష



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** రాజ్యాంగం అమలులోకి వచ్చి పదిహేళ్లలోనే 14 ఏళ్ల వయసు గల బాలలకు ఉచిత నిర్బంధ విద్యను అందించాలనే లక్ష్యం లేదని ,"అందరికీ విద్యా అందని ద్రాక్ష "అయ్యిందని టి ఎస్ యూటీఎఫ్ వికారాబాద్,జిల్లా అధ్యక్షులు సీ హెచ్ వెంకట్ రత్నం గురువారం కొట్ పల్లి మండలంలోని మోత్కుపల్లి, బార్వాద్ కరీంపూర్ , కంకనలపల్లి,మలశెట్టిపల్లి,రాంపూర్ , కోటేపల్లి పాఠశాలలో సంఘ సభ్యత్వం నిర్వహించిన సందర్భంగా మాట్లాడుతూ.. రాజ్యాంగం ద్వారా బాధ్యతగా అందించవలసిన విద్యా హక్కు మారడానికి ఆరు దశాబ్దలు పట్టిందని , అయినా "చట్టం పేదలకు చుట్టం కాదనే సత్యాన్ని బాలబాలికల ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం - 2009 తేట తెల్లం చేసిందని విద్య కమిషన్లు చెప్పిన సిఫారసులు కాగితాలకే పరిమితం అయ్యాయని ,కీలక సిఫార్సులు చేసిన కొఠారి కమిషన్ దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని చెప్పిన మాటలు గ్రంథాలలోనే అందంగా నిక్షిప్తం చేయబడ్డాయని ,అరకోర బడ్జెట్ కేటాయింపులు, అసౌకర్యాలతో ఉన్న పాఠశాలల ప్రాంగణాలు,టీచర్ల కొరత, విద్యా వాలంటీర్లు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ హవర్లి బేస్డ్ లాంటి రూపాంతరత పేర్లతో సతమవుతున్న టీచర్ల సమస్య పరిష్కారం పరిశీలిస్తే వీటి మధ్య కళ్ళముందే ఆవిష్కమయ్యే అందమైనఅందమైన భవితను ఊహించుకోవడం కష్టంగా ఉంటుందనీ 'అందరికీ సమానంగా నాణ్యత'గా అందించాల్సిన విద్య అంగడి సరుకుగా మారిందని చదువు' కొనే ' స్తోమత, వారి స్థాయిని బట్టి విద్యా, జ్ఞానం, నైపుణ్యలు అన్నట్టుగా మారిందని, ఇది విద్యా అతాలకుతలం చేసే ప్రమాదకరమైన ,అంతరాల ఆగదాలకు కారణం అయ్యే ప్రమాదం ఉందని,కార్పొరేట్ విద్యను యద్దేచగా మార్కెట్ వస్తువుగా ,కోట్లు ఆర్థిస్తుంటే ,పేద, బడుగు వర్గాలు అవి మనకందే చదువులు కావనట్లుగా చూస్తున్నారని, సాహసించి సంపన్న ,వర్గాలుగా మారే మార్గమీదే అన్నఅపోహలతో లక్షలాది రూపాయలు ఫీజులు చెల్లించైనా సరే కార్పొరేట్ విద్యే మావాడికి "కల "అంటూ చేసే ప్రయత్నాలు అప్పుల భారంగా కృంగిపోవడానికి కారణం అవుతున్నాయని, ప్రపంచవ్యాప్తంగా మన తరువాత స్వతంత్రం వచ్చిన దేశాల సైతం అక్షరాస్యతలో ముందున్నాయని అందరికి విద్య అందిస్తున్నాయి అమెరికా అలాంటి దేశాలు పాఠశాల విద్యను అందించడం ప్రభుత్వ బాధ్యత భావిస్తుంటే మనదేశంలో విద్య ప్రైవేట్ పెద్ద జాడంగా మారిందని కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానం పేరుతో దేశాన్ని తిరోగమనం వైపు ప్రయాణించే మార్గాన్ని ఎంచుకుందని,సైన్స్ స్థానంలో మూఢనమ్మకాలు విద్యార్థులను కమ్మేసి విధంగా, చరిత్రలోని అంశాలు భవిష్యత్ తరాలకు మెదడులో చోటు లేకుండా చేసి ప్రయత్నంతో సిలబస్ లోని పాఠ్యాంశాలు ఆశాస్త్రీయంగా మార్చివేసిందని బడ్జెట్ కేటాయింపు స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)లో ఆరు శాతం కేటాయించాలని మూల సూత్రము అమలు మాటలన్నీ మిగిలిపోతుందని కేటాయింపులు ఏనాడు మూడు శాతం మించలేదని, జాతీయ విద్యా విధానం-2020 లో ఆరు శాతం బడ్జెట్ కేటాయింపుల అవశ్యకత నొక్కి చెప్పిన ,ఆ విషయం తప్ప మిగతా అంశాలపై కేంద్రీకరిస్తుంది ఏమైనా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర అనంతరం కూడా దేశ ప్రజలందరికీ విద్యలో వెనుకబాటుతనం అంతరాల శ్రేయష్కారం కాదని సమానత్వం ప్రగతిశీల సమాజానికి, పెద్దవరోధమని వీటన్నింటినీ ప్రభుత్వంరంగంలోనే విద్యను బలోపేతం చేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు యం ప్రభాకర్, కోట్ పల్లి మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు వెంకట్ రెడ్డి, కె రాజు ,నర్సింలు,రాజశేఖర్,వెంకట్ నరసింహారెడ్డి,, గోపాల్, రామచంద్రయ్య, ఏ గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ 216 పై విజిబుల్ పోలిసింగ్



వేటపాలెం, **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు వేటపాలెం మండలంలోని ఎన్ హెచ్ 216 లో గురువారం విజిబుల్ పోలింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని వేటపాలెం ఎస్సై ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విజిబుల్ పోలిసింగ్ కు అత్యధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తే రోడ్లపై మద్యం తాగి వాహనాలు నడిపే వారిని అరికట్టవచ్చు అన్నారు. దీని వల్ల హైవేలపై ప్రమాదాలు జరిగే అవకాశం తగ్గుతుందని తెలిపారు. తరచూ రోడ్లపై విజిబుల్ పోలిసింగ్ నిర్వహిస్తే తనిఖీల్లో అక్రమాలను అరికట్టే అవకాశం ఉంటుందన్నారు.

## యువతులు అన్ని రంగాల్లో ముందంజ వేయాలి




నార్పల **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** నేటితరం యువతులు అన్ని రంగాల్లో ముందంజ వేస్తున్నారని, మహిళలు, యువతుల స్వయం సమృద్ధి కోసం ఐసిడిఎస్ కృషిచేస్తుందని ఐసిడిఎస్ పిడి శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో జన శిక్షణ సంస్థాన్ సహకారంతో యువతులకు బ్యూటీషియన్ కోర్సును మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఐసిడిఎస్ పిడి శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జర శిక్షణ సంస్థ సహకారంతో యువతులకు బ్యూటీషియన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని, ఈ అవకాశాన్ని మండలంలోని నిరుద్యోగ యువతులు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సిడిపిఓ భారతి, జన శిక్షణ సంస్థ శిక్షకులు రషీద్ అహ్మద్, ప్రభావతి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు మధుమాలిని, కోఆర్డినేటర్ లావణ్య, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలు చేస్తే సహించేది లేదు: అర్బన్ సీఐ భాస్కర్.



పొన్నూరు **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** పొన్నూరు పట్టణం నిడుబ్రోలులోని టిడ్కో గృహ సముదాయంను గురువారం అర్బన్ సీఐ భాస్కర్ సందర్శించారు.గృహలలోని ప్రజలతో మాట్లాడి వివిధ నేరాలపై అవగాహన కల్పించారు. పరిసర ప్రాంతాలలో ఎటువంటి నేరాలు,గంజాయి అమ్మినా,సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గృహాలలో శాంతియుత వాతావరణం నెలకొనే విధంగా కలసి మెలసి ఉండాలన్నారు. ఎవరైనా ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

## రక్త దానం - మహా దానం



కరీంనగర్ **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర సమయంలో రక్తం అవసరం కాగా రామడుగుకి చెందిన వేముల ఆదిత్య,ఫోన్ ద్వారా విషయం తెలుపగానే స్పందించి తన "బి" పాజిటివ్ రక్తాన్ని తన పుట్టిన రోజు సందర్భంగా డొనేట్ చేసి విలువైన ప్రాణాలను కాపాడారు.అత్యవసర సమయంలో రక్త దానం చేసిన సందర్భంగా బ్లడ్ డొనేషన్ మోటివేటర్,లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి వైస్ ప్రెసిడెంట్ లయన్ గొల్ల పెల్లి నరేష్ రక్త దాత ఆదిత్యను అభినందించారు.నరేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క యువకుడు మూడు నెలలకి ,అలాగే పెళ్ళి రోజులు, పుట్టిన రోజుల సందర్భంగా కూడా స్వచ్ఛద్దంగా ముందుకి వచ్చి రక్త దానం చేసి విలువైన ప్రాణాలని కాపాడాలని నరేష్ కోరారు.

## హైకోర్టు పోర్టు పోలియో జడ్జిని కలిసిన మక్తల్ న్యాయవాదులు



అమరచింత వనపర్తి జిల్లా **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** జిల్లా పోర్ట్ పోలియో జడ్జి అయినటువంటి జస్టిస్ పుల్లా కార్తీక్ ను కలిసి ఏర్పాటైన కోర్టు ప్రారంభించుటకై సత్వర చర్యలు కైగొనుటకై వినతి పత్రం అందజేశారు దీనికి గాను గౌరవ హైకోర్టు జడ్జి స్పందిస్తూ కచ్చితంగా మీ విన్నపాన్ని పరిశీలిస్తామని తమ సానుకూలతను వ్యక్తపరిచినట్లు న్యాయవాదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 20 మంది న్యాయవాదులు పాల్గొన్నారు .

## మంచిర్యాల కు చెందిన హరిదాస్ సాయికృష్ణ ఆత్మహత్యయత్నానం....

### కాపాడిన మంచిర్యాల బ్లూకోల్ట్ కానిస్టేబుల్స్ అయిన సత్యనారాయణ, రాజకుమార్....




రామగుండం **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలో గురువారం సాయంత్రం 5 గంటల సమయంలో వాటర్ ట్యాంక్ ఏరియా మంచిర్యాల కు చెందిన హరిదాస్ సాయికృష్ణ, వ,, 29 సం,, అను వ్యక్తి ఏసీసీ ఏరియా సమీపంలో రైలు పట్టాలపై ఆత్మహత్యయత్నం చేసుకొనుటకు పడుకోనివున్నాడు అను సమాచారం మంచిర్యాల బ్లూకోల్ట్ కానిస్టేబుల్స్ అయిన సత్యనారాయణ, రాజకుమార్ లకు డయల్ 100 కాల్ రాగా, వెంటనే స్పందించిన బ్లూకోల్ట్ కానిస్టేబుల్స్ సంఘటన స్థలానికి వెళ్లి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన వ్యక్తిని సకాలంలో కాపాడి, పోలీస్ స్టేషన్ కు తీసుకురాగా ఇన్స్పెక్టర్ ఆ వ్యక్తికి అతని కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ చేసి, అతనిని ప్రభుత్వ ఆసుపత్రి నందు డీ-అడిక్షన్ సెంటర్ కు పంపనైనది. సకాలంలో స్పందించి ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడిన సదరు బ్లూకోల్ట్ కానిస్టేబుల్స్ లను అభినందించి వారికీ రివార్డ్ అందచేయడం జరిగినది.బన్సిలాల్ ఇన్స్పెక్టర్, మంచిర్యాల టౌన్.

## దాతల సహకారంతో విజయవంతం




హసన్ పర్తి మండలం **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** దాతల సహకారం కొత్తపేట గ్రామ ప్రజల సహకారం తో కొత్తపేటలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అభినందనలు తెలుపుతున్నామని.ఆలయ కమిటీ సభ్యులు నేరెళ్ల రాజు, లంక ప్రతాప్ రెడ్డిలు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపేటలోని గ్రామ ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో గ్రామంలో బొడ్రాయి గుణ ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టడం జరిగిందని మంగళవారం మొదలుకొని మూడు రోజు గురువారం బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం ముగిసింది అన్నారు . ఈ కార్యక్రమంలో బొడ్రాయి కమిటీ సభ్యులు,నేరెళ్ల శ్రీనివాస్,నాగవరపు సుధాకర్, హనుమండ్ల అనిల్ కుమార్,ఇందూరి నరేందర్,కొండ కుమార్ స్వామిపురం సతీష్,నేరెళ్ల రాజేందర్,గాదేరాం,మేకల నవీన్ కుమార్,గ్రామ ప్రజలు చింతాకుల తిరుపతిరెడ్డి షాబాద్ మధు,పడమటి శ్రీధర్, హిందువులు రంజిత్,తాళ్లపెల్లి రంజిత్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## హంతకులను కఠినంగా శిక్షించాలి



నార్పల **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** కలకత్తా లో జూనియర్ వైద్యురాలిపై దురాగతానికి పాల్పడిన వ్యక్తులకు కఠినంగా శిక్షించాలని కోరుతూ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి గాంధీ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఇక్కడి సమావేశంలో ఆర్డిటి సంస్థ ఏటీఎం రామాంజనేయులు మాట్లాడారు.. కలకత్తాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన దురాగతానికి యావత్ దేశం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తుందని అన్నారు. మానవీయతకు మచ్చగా ఈ దురాగతం జరిగిందన్నారు. మహిళలపై దురాగతాలను ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డిటి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



## బంజారా తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న బిజెపి నేతలు..



కరీంనగర్ **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** కరీంనగర్ నగరపాలక సంస్థ 9వ డివిజన్ లో స్థానిక నేత రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన బంజారా తీజ్ ఉత్సవాల్లో పలువురు బిజెపి నాయకులు పాల్గొని సోదర సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.... బంజారా తీజ్ ఉత్సవాలు జరుపుకుంటున్న సోదర సోదరీమణులందరికీ బిజెపి పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పసుపులేటి శివానందం, మాసం గణేష్, కార్పొరేటర్ కాసర్ల ఆనంద్, తనకు సాయి కృష్ణ , అనిల్ నాయక్ 9వ డివిజన్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోల్కత్తా వైద్యురాలి అత్యాచారం భారత సమాజానికి ఓ సవాల్...

-పసి మొగ్గల తో సహా రోజుకో సంఘటన

-సిగ్గుతో తలవంచుకోవలసిన దుస్థితికి దర్పణం పడుతుంది

-సంఘటనకే పరిమితం కాకుండా కఠిన చర్యలుండాలి

-వడ్డేపల్లి మల్లేశం



కరీంనగర్ బ్యూరో,**ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** దశాబ్దం క్రితం ఢిల్లీలో నడుస్తున్న బస్సులో జరిగిన నిర్భయ అత్యాచార ఘటన గత నాలుగు సంవత్సరాల క్రితం హైదరాబాదులో జరిగిన దిశ అత్యాచారం హత్య కేసులు దేశవ్యాప్త సంచలనాన్ని కలిగించిన విషయం అందరికీ తెలుసు. ఈ రెండు సంఘటనల తర్వాత ప్రత్యేక చట్టాలు మహిళల రక్షణ కోసం ఏర్పడినప్పటికీ నిరంతరం పసి కూనల నుండి పండు ముసలి వరకు అత్యాచారాలకు ఎందరో బలవుతూనే ఉన్నారు ఇందులో ఎక్కువ భాగం పరిచయమున్న, తెలిసిన , సంబంధము కలిగిన కుటుంబాల వారే అని నిర్ధారణకు రావడం జరిగింది. 9వ ఆగస్టు 2024 ఉదయం 3 నుండి 5 ప్రాంతంలో పశ్చిమ బెంగాల్లోని అర్జికర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల హాస్పిటల్ లో జరిగినటువంటి పోస్టు గ్రాడ్యుయేట్ వైద్యురాలి అత్యాచారం హత్య ఉదంతం దేశవ్యాప్త సంచలనాన్ని కలిగిస్తుంటే ప్రజల ఆందోళనలు, వైద్యుల యొక్క నిరసనలు, ప్రజా సంఘాలు అఖిలపక్షాలు మహిళా సంఘాల యొక్క ఉద్యమ బాట రగిలించిన విప్లవాగ్ని నుండి బెంగాల్ ప్రభుత్వము సుప్రీంకోర్టు కూడా స్ఫూర్తిని పొంది తగు చర్యలకు ఆదేశించిన విషయాన్ని మనం గమనించాల్సి ఉంటుంది . 15వ ఆగస్టు నాడు వైద్య బృందం చేసిన నిరసన పైన మూకుమ్మడి దాడులకు పాల్పడినటువంటి అరాచక వాదుల ఆకృత్యాలనుండి బయటపడి 17వ తేదీన పెద్ద మొత్తంలో దేశవ్యాప్త పోరాటాలకు రూపం ఇచ్చిన అనంతరం తీరికగా పశ్చిమబెంగాలు ప్రభుత్వం తీసుకున్న నామమాత్రపు చర్యలతో కూడుకున్నటువంటి నివేదికను సర్వోన్నత న్యాయస్థానానికి 22 ఆగస్టు 2024 వ తేదీన సమర్పించినట్లుగా తెలుస్తుంటే అదే రోజున సిబిఐ తన మధ్యంతర నివేదికను కూడా సర్వోన్నత కోర్టుకు అందించడం గమనించాలి. 9వ తేదీన జరిగిన ఈ సంఘటనతో తాత్కాలికంగా స్పందించిన కళాశాల ప్రిన్సిపల్ ఆత్మహత్యగా చిత్రీకరించి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చినట్టు తెలుస్తుంటే వెంటనే రాజీనామా చేసి మరొక కళాశాలకు ప్రిన్సిపల్ గా పోవడానికి అనుమతిచ్చినటువంటి ప్రభుత్వం యొక్క చర్యలను కూడా సందేహించవలసి వస్తున్నది. ఒక దుస్ సంఘటన జరిగిన తర్వాత దానికి సంబంధించినటువంటి సాధ్యాసాధ్యాలు దర్యాప్తు పరిశీలనను వేగవంతం చేసే బదులు ప్రభుత్వం అక్కడి నుండి బుద్ధి పూర్వకంగానే ప్రిన్సిపాల్ ను తప్పించినట్లుగా ప్రజా సంఘాలు అఖిలపక్షాలు ఘాటుగా విమర్శిస్తుంటే ప్రభుత్వము నుండి స్పందన రాలేదని విమర్శ ఉండనే ఉన్నది. అతిపెద్ద మెడికల్ కళాశాల ఆసుపత్రిలో జరిగినటువంటి ఈ సంఘటనకు సంబంధించి కొన్ని పూర్వాపరాలను గమనించినప్పుడు ప్రతి వ్యవస్థ కూడా ప్రైవేటు రంగంలోనే కొనసాగుతున్నట్లు తెలుస్తున్నది .పోలీసు రక్షణ కూడా ప్రైవేటు విభాగంలో కొనసాగుతుంటే అందుకు సంబంధించిన వ్యక్తి ఈ అత్యాచారానికి పాల్పడినట్లు పోలీసులు ఆలస్యంగా గుర్తించడం అరెస్టు చేయడాన్ని మనం గమనించాలి .30 నుండి 36 గంటల విధి నిర్వహణలో మునిగి తేలుతూ అతి అలసటకు గురైనప్పటికి కూడా కనీస మైనటువంటి విశ్రాంతి తీసుకునే అవకాశాలు లేనటువంటి వ్యవస్థలో ఈ దేశంలోని వైద్యశాలలున్నట్టు తెలుస్తుంటే రెండు గంటల ప్రాంతంలో సెమినార్ హాల్లోనే విశ్రాంతి తీసుకుని సమయంలో ఈ సంఘటన జరిగినట్లు తెలుస్తున్నది. అయితే అక్కడ జరిగినటువంటి పోస్టుమార్టం నివేదిక ఆధారంగా కనీసం ముగ్గురికి పైగా అత్యాచారం జరిపి ఉండవచ్చు అని సందేహిస్తుంటే మరికొందరు పదిమంది వరకు సామూహిక దాడి జరిగినట్లు తెలుస్తున్నది. ఇలాంటి దయనీయ సంఘటనను తల్లిదండ్రులు పచ్చబెంగాల్ హైకోర్టులో తమ బిడ్డ దుస్థితి పైన సమాచారం ఇచ్చి ఫిర్యాదు చేసేంతవరకు కూడా న్యాయవ్యవస్థ గాని పాలకులు గాని పట్టించుకోకపోవడం విచారకర%శీ% . సంఘటన యొక్క తీవ్రతను ప్రజా ప్రతిఘటనను సిబ్బంది డాక్టర్ల యొక్క దేశవ్యాప్త సమ్మెకు స్పందించినటువంటి సర్వోన్నత న్యాయస్థానం ఆలస్యంగానైనా సుమోటోగా తీసుకోవడాన్ని (20..08..24)అభినందించవలసిన అవసరం ఉంది వెంటనే కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేస్తూ ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కు ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేయడంతో పదిమంది సభ్యులు గల బృందం విచారణ కోసం ఏర్పడినట్లు తదనంత చర్యల కోసం ప్రతిపాదించినట్టు తెలుస్తుంటే రెండు మాసాల వ్యవధి లోపల సంపూర్ణమైన నివేదిక ఇవ్వాలని ఆదేశించడాన్ని గమనించినప్పుడు కాగితాల మీద జరినంత పని క్షేత్రస్థాయిలో జరగడంలేదని తెలుస్తున్నది. ప్రిన్సిపాల్ తప్పుడు నివేదిక వెంటనే బదిలీ కావడం, పోలీసుల యొక్క జాప్యం, పెద్ద ఎత్తున నిరసన వచ్చేంతవరకు కూడా చర్యలు లేకపోవడం, కేంద్రం కూడా కనీసం స్పందించకపోవడం సమాజంలో మానవత్వం మచ్చుకు కూడా లేకుండా పోతున్నదని చెప్పడానికి ఆస్కారమేర్పడుతున్నది .ఈ సంఘటన జరిగి పది రోజులు అయినదో లేదో ఆగస్టు 20వ తేదీన మహారాష్ట్రలో పాఠశాల వ్యాన్ డ్రైవర్ ఇద్దరు చిన్నారుల పైన లైంగిక దాడికి పాల్పడినట్లు ప్రకటన రానే వచ్చింది అంతేకాదు అనేకచోట్ల దేశవ్యాప్తంగా ఈ మధ్యకాలంలోనే ఎన్నో సంఘటనలు జరిగినట్లు మీడియా పత్రికలు ప్రసార మాధ్యమాల ద్వారా మనం చూస్తూనే ఉన్నాం. విచారణ పేరుతో కాలయాపన చేయడంతోనే ప్రచారం ఎక్కువవుతున్నది కానీ చర్యలు నామమాత్రం కావడంతో వ్యక్తుల్లో కామాందులలో మానసిక పరివర్తన అంతగా రావడం లేదు . అంతేకాదు కలకత్తాలో అరెస్టు చేయబడినటువంటి వ్యక్తి కూడా ఉరితీస్తారా తీయండి అని ఘాటుగా స్పందించడాన్ని బట్టి అత్యాచారాలు హత్యలు, దోపిడీలు దాడులకు ఉన్నంత ఇష్టము ప్రేమ సామాజిక బాధ్యత సమాజమనుగడపట్ల లేదని మనకు తెలుస్తున్నది. అయినప్పటికీ ఇలాంటి విషయాల లో సంఘటన వరకే పరిమితమై చర్యలు ఉంటున్నాయి తప్ప శాశ్వత ప్రాతిపదిక పైన కార్యక్రమాలు తీసుకోవడం లేదు అంతేకాదు మానసిక నీ పుణులు వైద్యులు పోలీసులు విభిన్న వర్గాల నుండి వచ్చిన సూచనలను తాత్కాలికంగా ప్రస్తావించడమే తప్ప ఆ తర్వాత కాలం లోపల వాటిని సమన్వయపరిచి తగిన చర్యలు తీసుకున్న సందర్భాలు కూడా ఈ దేశంలో లేకపోవడం వల్లనే పుంఖాను పుంకాలుగా ఇలాంటి దుర్మార్గపు సంఘటనలు, మానవత్వం మచ్చుకైనా లేని ఆవేదనతో కూడుకున్న కన్నీటికీ అంతే లేకుండా పోతున్నది.

**పరిశీలనకు వచ్చిన కొన్ని డిమాండ్లు**

వైద్యులు సిబ్బంది మహిళా సిబ్బంది ఉన్నచోట పని పరిస్థితులలో మెరుగుపరచాలి ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి విశ్రాంతి కోసం ప్రత్యేక గదులను నిర్మించి అందుబాటులో ఉంచాలి.మహిళల రక్షణకు సంబంధించి ప్రత్యేక చట్టాన్ని రూపకల్పన చేయడంతో పాటు అమలుకునోచుకోని చట్టాలను పకడ్బందీగా అమలు చేయడం ద్వారా ఇలాంటి సంఘటనల పైన ఉక్కుపాదం మోపాల్సినటువంటి అవసరం కూడా ఉన్నది .సుప్రీంకోర్టు ఏర్పరిచినటువంటి టాస్క్ ఫోర్స్ వెంటనే నివేదిక ఇవ్వడం ద్వారా జాతీయస్థాయిలో తగినటువంటి మార్గదర్శకాలు జారీ చేసి బాధితులకు భరోసానివ్వడంతో పాటు నేరస్తులకు కఠిన శిక్షలు విధించే ఏర్పాటు ద్వారా మానసిక పరివర్తనకు చొరవ చూపాల్సిన అవసరం ఉంది . ముఖ్యంగా ఆసుపత్రులు జన సమూహం భారీగా ఉండే చోట పని చేసే ఉద్యోగులు ఇతరులు బస్టాండ్లు కళాశాలలో రైల్వేస్టేషన్లో విమానాశ్రయాలు ఎక్కడైనా పోలీసు, మహిళా పోలీసుల భద్రతను కట్టుదిట్టం చేయడం ద్వారా రక్షణ చర్యలు చేపట్టాలి.కార్యాలయాలు ఆసుపత్రులు ఇతరత్రా పనిచేస్తున్నటువంటి మహిళా సిబ్బంది వైద్యులు ఉపాధ్యాయులు అన్ని రంగాలకు చెందినటువంటి మహిళా ఉద్యోగులకు ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు పని భారాన్ని తగ్గించడమే కాదు రాత్రిపూట విధి నిర్వహణలో మించిన భారాన్ని వేయకుండా ఉండాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి . రాత్రిపూట అలసి సొలసి సొమ్మసిల్లిన సందర్భంలో కూడా ఇలాంటివి జరిగే అవకాశం ఉంటుందని అలాగే పాఠశాలలు కళాశాలల పిల్లలను చేరవేసే సందర్భంలో కూడా బస్సు డ్రైవర్లు క్లీనర్లు లేదా తెలిసిన కుటుంబాల వాళ్లే ఇలాంటి అత్యాచారాలకు పాల్పడుతున్న సందర్భంలో బహిరంగ శిక్షలను విధించడం ద్వారా నేర స్వభావాన్ని నేర మనస్తత్వాన్ని సమాజం నుండి వెలివేయడానికి తగినటువంటి మార్గాలను ఆలోచించాల్సిన అవసరం మనందరి పైన ఉన్నది. అప్పుడు మాత్రమే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండే అవకాశం ఉంటుంది వ్యక్తిగతమైన మానసిక పరివర్తనను మించిన పరిష్కారం ఇంకోటి ఉంటది ఆ రకమైన మానసిక పరివర్తనకు దారి తీసే పరిస్థితులు, పని పరిస్థితులు, చర్యలు, శిక్షలు, మానవీయ కోణానికి సంబంధించినటువంటి ఆలోచనలను సమాజం నిండా విస్తరింప చేయాల్సినటువంటి అవసరం ఉంది. ఇది సమాజంలోని అన్ని వర్గాల యొక్క బాధ్యత హక్కులకై కలబడడమే కాదు బాధ్యతలకు కూడా నిలబడాలి అనే స్ఫూర్తివంతమైన నినాదానికి అనుగుణంగా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చోటు చేసుకోకుండా చూడవలసిన బాధ్యత మన అందరి పైన కూడా ఉన్నది. అదే సందర్భంలో ప్రభుత్వాలు ,పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ మరింత వేగంగా స్పందించడం వలన కూడా కొంత నేర మనస్తత్వాన్ని ఇలాంటి దుష్ట సంఘటనల సంఖ్యను తగ్గించే అవకాశం ఉంటుంది.

## కోతముక్క ఆడుతున్న నలుగురు అరెస్ట్.



పొన్నూరు **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ ప్రాంగణంలో కోతముక్క ఆడుతున్న నలుగురుని పొన్నూరు అర్బన్ సీఐ పీ భాస్కర్ సిబ్బందితో వెళ్లి వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద రూ 600 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి త్వరలో కోర్టుకు హాజరు పరుస్తామని మీడియాకు తెలిపారు. పొన్నూరు అర్బన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చేస్తే చర్యలు తప్పవని మీడియా ముఖంగా ఆయన హెచ్చరించారు.

## అచ్చియ్యపాలెం గ్రామ సమస్యలు పరిష్కరించండి
## ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేసిన గ్రామస్తులు



బుట్టాయిగూడెం **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** ఏలూరు బుట్టాయిగూడెం మండలం అచ్చియ్యపాలెం పంచాయితీ మరియు గ్రామ పెద్దలు పోలవరం నియోజకవర్గ శాసన సభ్యులు చిర్రి బాలరాజు గడిచిన వారం మన గ్రామానికి వచ్చి, గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నా విషయం మనందరికీ తెలిసిందే...



అయితే గ్రామ సమస్యలను లేఖ రూపం లో ఆఫీసు కి తెచ్చి ఇచ్చినట్లయితే ఆ సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే చెప్పడం జరిగింది... అందుకుగాను మన గ్రామ సమస్యలలో ముఖ్యమైనవి వాటర్ ట్యాంక్, రోడ్, డ్రైనేజీ, సీసీ రోడ్ల కల్వర్టు నిర్మాణం అలాగే ఇల్లు లేని వారికి ఇళ్ళ నిర్మాణం వంటి సమస్యల్ని లేఖ రూపంలో ఎమ్మెల్యే కిఇవ్వటం జరిగింది పంచాయితీ కి త్వరలో నిధులు వస్తాయని, నిధులు కేటాయించిన వెంటనే పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. గ్రామస్తులు గ్రామ పెద్దలు హర్షంవ్యక్తంచేశారు.

## బాలికను దత్తత ఇచ్చిన కలెక్టర్ పమేలా సత్పతి
### పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలి



కరీంనగర్ **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** కరీంనగర్ బాల సదనం నుండి 10 సంవత్సరాల పాపను దత్తత తీసుకున్న కరీంనగర్ జిల్లా కు చెందిన దంపతులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం దత్తత ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.....పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. అనాథ శిశువుల దత్తత, రక్త సంబంధీకుల నుండి దత్తత తీసుకోవాలనుకునే వారు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, పి.ఓ తిరుపతి శిశు గృహ మేనేజర్ తేజస్వి,కవిత,రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం



నార్పల **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** మండల కేంద్రంలో కొన్ని కాలనీల్లో ఏర్పడ్డ తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని స్థానిక మేజర్ పంచాయతీ కార్యదర్శి అశ్వర్ధ నాయుడు తెలిపారు. వర్ష భావం వల్ల పంచాయతీకి చెందిన కొన్ని బోర్లలో నీరు తగ్గడం వల్ల సమస్య ఉత్పన్నం అయిందన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్యాంకుల ద్వారా తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. పంచాయతీలోని సిస్టం ట్యాంకులను వినియోగంలోకి తెస్తున్నామని ,సిస్టం ట్యాంకులను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ప్రజలకు తాగునీటి కొరత లేకుండా నివారణ చర్యలను తీసుకుంటున్నామని, సమస్య రాకుండా పరిష్కారం చేస్తామని పంచాయితీ కార్యదర్శి అశ్వర్ధ నాయుడు తెలిపారు.

## మట్టి వినాయకులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడండి
### ఆత్మకూర్ సీఐ శివకుమార్



అమరచింత వనపర్తి జిల్లా **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** మట్టి వినాయకులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని ఆత్మకు సిఐ శివకుమార్ గణేష్ పండుగ నిర్వాహకులను కోరారు. గురువారం ఆయన అమరచింత పోలీసు స్టేషన్ లో గల మండలంలోని ఆయా గ్రామాల గణేష్ ఉత్సవాల ఆర్గనైజేషన్ సంబంధించిన నిర్వాహకులు సిబ్బంది తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పండగ నిర్వహణపై అవగాహన కల్పించారు. ఇందులో ముఖ్యంగా రానున్న గణేష్ చతుర్థి సందర్భం గా మట్టి గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని ,అందుకు గల ఏర్పాట్లను చట్ట పరిధి లో ఉండాలని , ఇతరులకు ఆటంకం కలుగకుండా చూసుకోవాలని , సీసీ కెమెరాల ను ఏర్పాటు చేసుకొని విగ్రహాల దగ్గర ఒక వ్యక్తి ఉండేలా చూస్కోవాలని, ఆన్లైన్ అప్లికేషన్ చేసుకొని పోలీస్ వారికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమరచింత సురేష్ ఏఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణకు వాచర్స్ నియామకం....

-ప్రభుత్వ వసతి గృహాల పరిధిలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి....

-ఉపాధి హామీ రికార్డులను కట్టుదిట్టంగా నిర్వహించాలి....

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం **ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** వనమహోత్సవం కార్యక్రమం క్రింద గ్రామాలలో నాటిన మొక్కల సంరక్షణకు వాచర్స్ ను నియమించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాలు శ్రీరాంపూర్ ఎంపిడిఓ కార్యాలయంలో పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, మొక్కల పెంపకం, తదితర అంశాల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. గ్రామాలలో జరుగుతున్న పారిశుధ్యం, వన మహోత్సవం కార్యక్రమం, త్రాగునీటి సరఫరా తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మండలంలోని ప్రతి గ్రామంలో పారిశుధ్య నిర్వహణకు పక్కా ప్రణాళిక రూపొందించుకుని అమలు చేయాలని, గ్రామాల పరిధిలోని ప్రభుత్వ వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి లను ఆదేశించారు. గ్రామాలలో ఎక్కడ డార్క్ ఏరియా ఉండటానికి వీలులేదని, అవసరమైన చోట వెంటనే వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద 100% మొక్కల నాటే లక్ష్యం పూర్తయిందని, తెలుసుకున్న కలెక్టర్ వాటి సంరక్షణకు వాచర్స్ ను నియమించాలని అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్ ను పూర్తి స్థాయిలో వినియోగించాలని , తడి చెత్తతో తప్పనిసరిగా వర్మి కాంపోస్ట్ రూపొందించాలని, జాతీయ ఉపాధి హామీ పనులకు సంబంధించిన వివరాలతో కూడిన 7 రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.అనంతరం కాల్వ శ్రీరాంపూర్ లోని ఎస్సీ ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్, పంచాయతీ కార్యదర్శుల ద్వారా వసతి గృహాల్లో పారిశుధ్య నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని ఎంపీడీవోను ఆదేశించారు . అనంతరం కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి , పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం పై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో రామ్మోహన్ చారి , తహసిల్దార్ శంకర్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



## వరద గ్రామాలలో పారిశుధ్యం

- వ్యవసాయ మరియు సాంఘిక అభివృద్ధి సంస్థ ద్వారా శ్రమదానం

- వరద గ్రామాలలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు.




వి ఆర్ పురం,**ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** గత నెలలో అధిక వర్షాలు సంభవించడంతో శబరి గోదావరి నదులు ఉప్పొంగి పోర్లడం తో ముంపు మండలాలలోని లోతట్టు ప్రాంతాలలో వరదలు సంభవించటం తో వరదబాధితులు అనేక ఇబ్బందులు ఎదురుకున్న విషయం మనందరికి తెలిసిందే అయితే వ్యవసాయక మరియు సాంఘిక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గత నెలలో వచ్చిన శబరి – గోదావరి నదుల,వరదల వలన నష్ట పోయిన వరద బాధితులకు సంబంధిత ఐదు గ్రామాలలో ఎక్కువ జనాభా కలిగిన ప్రదేశాలలో శ్రమదానంతో శుభ్రం చేయుటం జరిగినది. దీనిలో భాగంగా సంస్థ




వ్యవస్థాపక అధినేత వి గాంధీ బాబు మాట్లాడుతూ వరదలు, అధిక వర్షాల ప్రభావం వలన గ్రామాలలోని ముఖ్య ప్రదేశాలలో చెత్త – చెదారం మరియు బురద పెరుకుపోవడం వలన సీజనల్ వ్యాధులు ప్రభలుతున్నందున ఈ విధంగా పారిశుద్ధ్య పనులు సంస్థ తరపున చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఆరోగ్య సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవటం జరిగిందని తెలియజేసారు.

## గ్రామ సభలను అందరూ పాల్గొనండి



వి.ఆర్.పురం,**ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ బాధ్యత వహిస్తున్న పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నేడు శుక్రవారం గ్రామ పంచాయితీల్లో నిర్వహించబోవు గ్రామసభలలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ 23వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి గ్రామ సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, మన ఉప ముఖ్యమంత్రి అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం మైసూరావారిపల్లెలో పాల్గొంటున్నారని, మన పార్టీ నాయకులు, శ్రేణులు సైతం టిడిపి, బీజేపీ నాయకులు, శ్రేణులతో సమన్వయం చేసుకొని ప్రతీ జనసైనికులు నాయకులు గ్రామ సభల్లో పాలుపంచుకోవాలని, ఉపాధి హామీ పనులు ఆమోదం కోసం ఏర్పాటు చేసే సభలను విజయవంతం చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకం పరిధిలో 46 రకాల పనులు చేయవచ్చని, మీ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి సమస్యలను ఆ గ్రామసభలో చర్చించడానికి అవకాశం ఉందని, ఏ గ్రామ పంచాయతీలో ఓటు హక్కు ఉంటుందో ఆ పంచాయతీ గ్రామ సభలో పాల్గొనాలని, గ్రామ సభలు విజయవంతం అయ్యేలా చూడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శులు బాగుల అంజనరావు, కెచ్చల పోషి రెడ్డి, యూత్ నాయకులు పెదపెట్ల పవన్ కళ్యాణ్, కోట్ల సాయిబాబు, గోల్కొండ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు గృహం లో మొక్కలు నాటాలి



వి.ఆర్.పురం,**ఆగస్టు 22 జనం రిపోర్టర్ :** ప్రధానమంత్రి మోడీ ఆదేశాలతో మండల పరిషత్ కార్యాలయంలో ఆవరణంలో అమ్మ పేరుతో మొక్క కార్యక్రమం లో భాగంగా గురువారం ఎంపీపీ కారం లక్ష్మి స్థానిక సర్పంచ్ పూనం.సరోజినీ చేతులు మీదుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గృహం పక్కన మొక్కలు నాటాలని కాలుష్యం నివారణ తగ్గించాలని చెట్లు నరకడం వలన కాలుష్యం ఎక్కువగా పెరుగుతుందని వర్షాలు సకాలంలో పడటం లేదని వైరస్ బలపడే ప్రమాదం కూడా ఉందని అందరూ వాళ్ళ గృహం ముందు మొక్కలు నాటాలని కాలుష్యం తగ్గించే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని వ్యవసాయ భూములలో ప్లాస్టిక్ వస్తువులు బాటిల్స్ పడేయ వద్దని దానివల్ల భూమి సారాంశం తగ్గుతుందని మండల ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూణెం సత్యనారాయణ, మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, జి లక్ష్మణరావు, కే సత్యనారాయణ, తాత బాబు రెడ్డి, అందరు అధికారులు ప్రజాప్రతి నిధులు పంచాయతీ కార్యదర్శి లు మరియు ఉపాధి హామీ సిబ్బంది ఎంపీడీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## క్రైం సీన్ మార్చేశారు!

జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనపై సుప్రీంకోర్టుకు వివరించిన సీబీఐదేశవ్యాప్తంగా వైద్యుల భద్రతకు చర్యలు తీసుకోండి

కేంద్రం, రాష్ట్రాలకు ధర్మాసనం ఆదేశం

సమ్మె విరమించిన వైద్యులు

దిల్లీ: కోల్కతాలోని ఆర్జీ కర్ వైద్య కళాశాలలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటనకు సంబంధించి స్థానిక పోలీసులు వ్యవహరించిన తీరును సుప్రీంకోర్టు మరోసారి దుయ్యబట్టింది. సహజ మరణం కాదని స్పష్టమవుతున్నా తదనంతర చర్యల విషయంలో, కేసు నమోదులో పోలీసుల వైఖరి తీవ్ర కలవరానికి గురి చేస్తోందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం గురువారం వ్యాఖ్యానించింది. దర్యాప్తులో పోలీసుల వైఫల్యాలను సీబీఐ వివరించగా ధర్మాసనం ఈ విధంగా స్పందించింది. జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటనను సుమోటోగా విచారణ చేపట్టిన ధర్మాసనానికి సీబీఐ స్థాయీ నివేదికను సమర్పించింది. ఇందులో కీలక విషయాలను న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది.. "హత్యాచారం కేసు నమోదు చేసిన 5 రోజుల తర్వాత దర్యాప్తును సీబీఐకి అప్పగించారు. మేం ఆసుప్రతికి వెళ్లేసరికే క్రైమ్ సీన్ను మార్చినట్లు గుర్తించాం. దీంతో దర్యాప్తు సవాల్గా మారింది. బాధితురాలి దహన సంస్కారాలు ముగిసిన తర్వాత అర్ధరాత్రి సమయంలో ఎఫ్ఐఆర్ నమోదుచేయడం దిగ్భ్రాంతికరం. తొలుత ఆమెది ఆత్మహత్య అని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి కేసును తప్పుదోవ పట్టించేందుకు యత్నించారు. వాస్తవాలను కప్పిపుచ్చుతున్నారని అనుమానించిన బాధితురాలి సహోద్యోగులు, యువ వైద్యులు వీడియో చిత్రీకరణకు పట్టుబట్టారు. దీంతో పోస్ట్మార్టంను వీడియో తీశారు" అని సీబీఐ కోర్టుకు వివరించింది. ఈ సందర్భంగా కోల్కతా పోలీసుల తీరుపై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు నమోదులో లోపాలపై ప్రశ్నల వర్షం కురిపించింది. గత 30 ఏళ్లలో ఇలాంటి లోపాలను చూడలేదని వ్యాఖ్యానించింది. ఈ కేసును తొలుత రికార్డుల్లో నమోదు చేసిన పోలీసు అధికారి తదుపరి విచారణ జరిగే సెప్టెంబరు 5న కోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది. ధర్మాసనంలో జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్ర సభ్యులుగా ఉన్నారు.

వైద్యులు పనిచేయకపోతే ఎలా?

హత్యాచార ఘటనకు నిరసనగా 11 రోజులుగా చేస్తున్న సమ్మెను వైద్యులు విరమించుకోవాలని ధర్మాసనం సూచించింది. రోగుల ఇబ్బందుల గురించి ఆలోచించాలని, వెంటనే విధుల్లో చేరాలని కోరింది. వారిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా చూస్తామని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా వైద్యులకు భద్రతపై రెండు వారాల్లో చర్యలు చేపట్టాలని కేంద్రంతో పాటు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. హత్యాచార ఘటనను రాజకీయం చేయొద్దని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని తెలిపింది. సుప్రీంకోర్టు హామీతో సమ్మెను విరమిస్తున్నట్లు వైద్యులు ప్రకటించారు. దిల్లీ ఎయిమ్స్తో పాటు దేశంలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు విధులకు హాజరవుతున్నట్లు తెలిపారు.

ఆర్జీ కర్ మాజీ ప్రిన్సిపల్కు సత్యశోధన పరీక్ష

ఆర్జీ కర్ వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, హత్యాచార ఘటన ...

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com